బలగం TV

BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ శుక్రవారం, 24 అక్టోబర్-2026

balagamtv100@gmail.com

పేజీలు-8

ఏసీబీ మెరుపు దాడులు



మిగతా 3లో..

12 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోతుంది



- ఇప్పటికీ మన ప్రభుత్వం కరువు మండలాలు ప్రకటించలేదు
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు

హైదరాబాద్, అక్టోబర్ 22: కరువు పరిస్థితుల్లో ప్రజలను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైపోయాడని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు.గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. ఇది కాలం తెచ్చిన కరువు కాదని మేం గతంలో కూడా చాలాసార్లు చెప్పామన్నారు.. ..10 నెలల క్రితమే ఎల్‌నినో వస్తుందని కరువు పరిస్థితులు ఏర్పడుతాయని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వాలను హెచ్చరించారు. కానీ మన రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రపోయి ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఇవాళ దాదాపు 12 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోతుంది.. పత్తి లాంటి పంట కనీసం దిగుబడి కాదు.. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు.పత్తి దిగుబడి బాగా తగ్గిపోయి ఎకరాకు 2-3 క్వింటాళ్లు కూడా రానట్వంటి పరిస్థితి ఉన్నది. పత్తి దిగుబడి బాగా తగ్గిపోయిందన్నారు హరీశ్ రావు.. 10-12 లక్షల ఎకరాల్లో పంటలు బాగా ఎండిపోతున్నాయి. ఇప్పటికే అనేక జిల్లాల్లో ప్రజలు తాగునీటికి, సాగునీటికి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. పక్క రాష్ట్రాలు ఇప్పటికే కరువు మండలాలు ప్రకటించాయి. ఈ దేశంలో కొన్ని రాష్ట్రాలు తక్షణ ఆర్థిక సాయాన్ని ప్రకటించి రైతాంగానికి అందిస్తున్నాయి. కొన్ని రాష్ట్రాలు తాగునీటి ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం జిల్లా

ఫ్రాన్స్ అల్లర్లు, ఢిల్లీ నిరసనల వెనుక ఒకే గ్లోబల్ నెట్‌వర్క్!



- విద్యార్థి ప్రదర్శనల్లో ఇతర శక్తుల హస్తం
- సరిహద్దుల ఆవల విస్తృత ప్రచారం
- ఫాక్స్ న్యూస్ డిజిటల్ నివేదిక వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబర్ 22: ఫ్రాన్స్‌లో చెలరేగిన అశాంతికి, భారత్, ఇతర దేశాలలో యువత నేతృత్వంలో జరిగిన నిరసన ప్రదర్శనలకు మధ్య సంబంధాలు ఉన్నట్టు ఫాక్స్ న్యూస్ డిజిటల్ జరిపిన దర్యాప్తులో వెల్లడైన నేపథ్యంలో ఫ్రాన్స్ నిరసనలను సమన్వయం చేయడం, నిర్వహించడం, లేదా తీవ్రతరం చేయడంలో కనీసం 50 సంస్థల పాత్రను గుర్తించినట్టు తెలుస్తున్నది. ఈనెల 9న ప్రచురించిన ఫాక్స్ న్యూస్ వివరాలు 4లో..

తెలంగాణ సంస్కృతికి ప్రతీక అలయ్ బలయ్

- తెలంగాణ సంస్కృతికి ప్రతీక అలయ్ బలయ్
- ప్రజలను ఏకం చేసేందుకు దోహదం.. దత్తాత్రేయకు లేఖలో ప్రధాని మోదీ.
- నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో వేడుక
- 'నిషా ముక్త్ భారత్, వికసిత్ భారత్' ఇతివృత్తంతో నిర్వహణ..
- డ్రగ్స్ నియంత్రణ సమష్టి బాధ్యత: గవర్నర్
- భారత్‌లోనే సెక్యులరిజం ఉంది : కిషన్ రెడ్డి



- ఆత్మీయ అనుబంధాలు సమాజంలో ప్రతి ఒక్కరికీ కీలకం: వెంకయ్యనాయుడు
- తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకుంటూ అభివృద్ధికి ఐక్యంగా కృషి చేయాలి : పొన్నం

హైదరాబాద్, అక్టోబర్ 22 : చెదుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయ దశమి పండుగ తర్వాత నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమం ప్రజలను ఏకం చేస్తుందని, సమాజంలో ప్రేమానురాగాలు, సోదరభావాన్ని పెంపొందిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్న అలయ్ బలయ్‌పై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను వివరాలు 4లో..

పల్లెల్లోకి డ్రగ్స్ మహమ్మారి!



- విచ్చలవిడిగా వినియోగిస్తున్న యువత
- మత్తులో నేరాలకు పాల్పడుతున్న వైనం
- ఓ బాలికకు పలుమార్లు మత్తు ఇంజెక్షన్లు ?

వివరాలు 2లో..

కాంగ్రెస్ పార్టీ మరో 30 ఏళ్లు అధికారంలోకి రాదు..

- రాహుల్ గాంధీపైనా అమిత్ షా విమర్శలు



హైదరాబాద్, అక్టోబర్ 22 : రాబోయే 30 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలోకి వచ్చే అవకాశం లేదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి అధికారం దక్కబోదన్నారు. న్యూఢిల్లీలో గురువారం యమునా నది పునరుద్ధరణ ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అమిత్ సా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాజా రాజకీయాలపై కీలక వ్యాఖ్యలు చేశారు.రాబోయే 30 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి అధికారం దక్కబోదు. బూత్ స్థాయి కార్యకర్తల దగ్గరి నుంచి ప్రధాని మోదీ వరకు బీజేపీ నేతలు ప్రజలతో మమేకం అయి ఉంటారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. వోట్ చోరీ ఆరోపణలతో రాహుల్ గాంధీ, ఆయన అనుచరులు దేశంలోని చొరబాటుదారులు, అక్రమ వలసదారులకు మద్దతు ఇస్తున్నారు. వారి ఓటు హక్కును పరిరక్షించేందుకు ప్రయత్నిస్తున్నారనే వివరాలు 4లో..

ఏపీలో మున్సిపల్ ఎన్నికలకు తాత్కాలిక బ్రేక్



అమరావతి, అక్టోబర్ 22 : ఏపీలో మున్సిపల్ ఎన్నికలకు తాత్కాలిక బ్రేక్ వేస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 13 మున్సి పల్ కార్పొరేషన్లు, 87 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలతో కలిపి మొత్తం 100 పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల తదుపరి ప్రక్రియ ను తాత్కాలికంగా నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్ల వద్దని స్పష్టం చేసింది.మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలు, నామి నేషన్ల దాఖలుకు వివరాలు 4లో..

డిండి ఎత్తిపోతలను ఆపండి

- పాలమూరు నుంచి నీళ్లు ఇచ్చేది లేదు.. తేల్చిచెప్పిన పాలమూరు మంత్రి, ఎమ్మెల్యేలు
- సచివాలయంలో మంత్రి ఉత్తమ్‌తో భేటీ
- ఎస్ఎల్‌బీసీ లేదా సాగర్ నుంచి తీసుకోవాలని సూచన

వివరాలు 3లో..

సూపర్ ఎల్‌నినో వచ్చినా విద్యుత్ కొరత రావొద్దు



- జెన్‌కో ప్లాంట్లలో రోజుకు 140 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి చేయాలి
- యాదాద్రి ప్లాంటులో 2 యూనిట్లకు కోల్ ఇండియా నుంచి బొగ్గు
- సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్, అక్టోబర్ 22 : ఎల్‌నినో కారణంగా రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశం ఉన్నందున కొరత రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. సూపర్ ఎల్‌నినో వచ్చినా సమస్యలు రాకుండా ఏర్పాట్లు చేయాలని కోరారు. వ్యవసాయ, గృహ అవసరాలను సమర్థంగా తీర్చేందుకు జెన్‌కో థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో రోజుకు 140 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలని నిర్దేశించారు. విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, బకాయిలు తదితర అంశాలపై ఆ శాఖ ఉన్నతాధికారులతో భట్టి విక్రమార్క గురువారం రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.ప్రస్తుతం రోజువారీ థర్మల్ విద్యుత్ ఉత్పత్తి సగటున 91 మిలియన్ యూనిట్లకు చేరిందని, ఈ నెల 16న ఒక్కరోజులో 118 మిలియన్ యూనిట్లను ఉత్పత్తి చేశామని జెన్‌కో సీఎండీ ఎస్.హరీశ్ వివరించారు. దీన్ని రోజుకు 140 మిలియన్ యూనిట్లకు పెంచాలని భట్టి సూచించారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలోని రెండు యూనిట్లకు బొగ్గు సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా కోల్ ఇండియా బొగ్గు అందించడానికి వివరాలు 4లో..

20 లక్షల ఎకరాల్లో ఎండిన పంటలు..



హైదరాబాద్, అక్టోబర్ 22 : నీళ్లను ఎత్తిపోయకుండా, విద్యుత్తును ఉత్పత్తి చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కరువును తెచ్చిందన్న అభిప్రాయం రైతుల్లో గూడుకట్టుకున్నది. కాంగ్రెస్ సర్కార్ నిర్వాకం, నిర్లక్ష్యంతో చేతికొచ్చిన పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఆరుగాలం కష్టం కాంగ్రెస్ తెచ్చిన కరువు పాలైందని కన్నీరుమున్నీరవు తున్నారు. పంటలు ఎండిపోయి పుట్టెడు దు:ఖంలో ఉన్న రైతులకు ప్రభుత్వం నుంచి కనీసం పలుకరింపు కరువైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నుంచి మొదలుకొని మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఇలా అంతా రైతులకు ముఖం చాటేశారు. కనీసం ఎండిన పొలాల్లోకి వెళ్లి వాటిని పరిశీలించి రైతులకు భరోసా కల్పించే ప్రయత్నం కూడా చేయడం లేదు. ఇప్పటికే సుమారు 20 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయినట్లు వ్యవసాయ శాఖ నివేదిక ఇచ్చింది. అయినప్పటికీ, ఇప్పటివరకు కనీసం ఒక్కరంటే ఒక్క మంత్రిగానీ, అధికార పార్టీ ఎమ్మెల్యేగానీ రైతుల వద్దకు వెళ్లలేదు, వారికి భరోసా కల్పించనూ లేదు.'ఏరు దాటే వరకు ఓడ మల్లన్న.. ఏరు దాటక బోడి మల్లన్న' అన్నట్లుగా కాంగ్రెస్ వ్యవహారం ఉన్నదని రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఎన్నికల సమయంలో రైతులను రాజులను చేస్తామని చెప్పిన కాంగ్రెస్.. తీరా అధికారంలోకి వచ్చాక తమను వివరాలు 4లో..

సింగరేణిని ప్రైవేటీకరిస్తే ఊరుకోం



- కార్మికుల హక్కుల కోసం రాజీలేని పోరాటం
- అన్యాయం జరిగితే సహించబోం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కోల్‌బెల్ట్ ఏరియా ముఖ్యనేతలతో సమావేశం
- సింగరేణి గర్జన విజయంపై అభినందనలు

2లో..

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

మూడేండ్లు గడిచినా పీట్టించుకోవడం లేదు



● ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్, అక్టోబర్ 22 : మేడిగడ్డ బ్యారేజ్ కూల్చే శారని అధికారులకు ఫిర్యాదు చేసి మూడు సంవత్స రాలు గడిచింది. ఇంతవరకు ఆ కేసులో ఎలాంటి పురోగతి లేదని బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. గురువారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లా డారు. మొద్దు నిద్రలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేల్కొలిపి, ఆ కేసు గురించి గుర్తుచేయాలనే ఈరోజు మీడియా సమావేశం ఏర్పాటు చేశామన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ సీఈ సురేష్ నిజం చెప్పాడని అతన్ని సస్పెండ్ చేశారు. ఇప్పుడు ఐఏఎస్ అధికారుల కమిటీ వేశారు. సోషియాలజీ, హిస్టరీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ చదువుకున్న వాళ్లకు ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్, బొగ్గు వినియోగం ఎలా అర్థమవుతాయి? అని ప్రశ్నించారు. ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్ రావు ఇంటికి పోలీసులను పంపించారు. విద్యుత్ సంస్థలను బాగు చేసిన ఇంజినీర్లపై కక్ష ఎందుకు? అని నిలదీశారు.కాగా, మేడిగడ్డ దగ్గర బాంబ్ పేలిన శబ్దం వచ్చింది. దీని మీద ఇన్వెస్టిగేషన్ చేయండని కాంగ్రెస్ మంత్రుల సమక్షంలో అప్పటి ఇంజినీర్ ఇన్ చీఫ్ మురళీధర్ రావు చెప్పిన విషయం తెలిసిందే. మరోవైపు బీఆర్ఎస్ నేతలు సైతం రాజకీయ కుట్ర కోణంలోనే మేడిగడ్డ దగ్గర బాంబులు పెట్టి పేల్చా రని, దీంతోనే పిల్లర్‌లో పగుళ్లు వచ్చాయని చెప్పారు. ఫిర్యాదు చేసి ఇన్ని రోజులు అవుతున్నా మురళీధర్ రావు మాటలు విన్నాక, కావాలనే మేడిగడ్డ వద్ద బాంబులు పెట్టి పేల్చినట్లు బీఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలు నేడు మరింత బలపడుతున్నాయి.

రిజర్వాయర్లకు నీటిని తరలించి చూపిస్తాం..

● మంత్రి జూపల్లి సవాల్‌ను స్వీకరిస్తున్న: సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



హైదరాబాద్, అక్టోబర్ 22 : నాగర్ కర్నూల్ జిల్లాలోని కుడికిళ్ల సమీపంలో అర్ధంకిగా ఉన్న తుండు కట్టను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. నీళ్లు ఇక్కడిదాకా వచ్చి ఆగిన యి. ఈ తండు తీసేస్తే నీళ్లు పోతయి.. ఎన్ని రోజుల్లో పోత యని మీకు సందేహాలుంటే ఎస్టిమేట్ చేయించి మాకివ్వం డి.. రేపు ఎస్టిమేట్ మొదలుపెట్టండి. మీరు రండి.. అం దరం కలిసి మిషన్లు పెట్టి ఈ తండు పని చేసేద్దాం. ఈమా త్రం పని చేయడానికి మీకు చేతకాదా..? మరి మూడు న్నరేండ్లలో కేసీఆర్ ఎట్లా చేసిండన్నారు.70 టీఎంసీల సామర్థ్యం ఉండే 5 రిజర్వాయర్లు కట్టిండు. 27వేల ఎకరా ల భూసేకరణ చేసిండు. రూ.35 వేల కోట్లు ఖర్చు పెట్టి సర్జ్‌పూల్స్, పంప్‌హౌస్‌లు, మోటార్లు, కరెంట్ లైన్లు మొత్తం పూర్తి చేసిండన్నారు. 31 కిలోమీటర్ల ట్విన్ టన్నెల్స్ ఎత్తిపోతల పథకం ద్వారా రిజర్వాయర్లకు నీటిని తరలించి చూపిస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చేత కాకపోతే మాకు అప్పగించాలని.. ఒకవేళ నీళ్లు తరలించకపోతే నాలుక కోసుకొని ఇంకోసారి నీళ్ల గురించి మాట్లాడనన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు చేసిన సవాల్‌ను స్వీకరిస్తున్నా. సాంకేతిక అంశాలను పరిగణ నలోకి తీసుకుని, రెండు పంపుల సామర్థ్యానికి సరిపడా కట్టను తొలగిస్తే గ్రావిటీ ద్వారా ఏదుల, వట్టెం, కర్వెన రిజర్వాయర్లకు నీటిని తరలించవచ్చు. మంత్రి కృష్ణారావు వెటకారపు వ్యాఖ్యలు మానుకుని, రైతులకు నీళ్లెలా అందించాలనే దానిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

పౌల్ట్రీ పరిశ్రమకు ప్రోత్సాహకాలు ఇవ్వండి..



● పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్‌సింగ్ బయాస్

హైదరాబాద్, అక్టోబర్ 22 : రాష్ట్రంలో పౌల్ట్రీ రంగాన్ని వ్యవసాయ అనుబంధ రంగంగా గుర్తిం చాలని, అప్పుడే ఈ రంగంలోకి భారీగా పెట్టుబ డులు వచ్చే అవకాశం ఉన్నదని పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్‌సింగ్ బయాస్ పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్, బీహార్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తమి ళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాలు పౌల్ట్రీ పరిశ్రమను వ్యవసాయ అనుబంధ రంగంగా గుర్తించి, ప్రభుత్వ పరంగా ప్రోత్సాహకాలు అందిస్తుండటం వల్ల ఆయా రాష్ట్రాల్లో పౌల్ట్రీ పరిశ్రమ విస్తరించడంతో పాటు పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్శిస్తున్నాయని, దీంతో తెలంగాణ సర్కార్ కూడా ఇలాంటి చర్యలు తీసుకో వాలని ఆయన సూచించారు. పలు దక్షిణాది రాష్ట్రా లు గుడ్లు, చికెన్ ఉత్పత్తిలో తెలంగాణ కంటే వెనుక బడి ఉన్నప్పటికీ.. ఇటీవల ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ప్రోత్సాహకాలతో పౌల్ట్రీ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు.

పల్లెల్లోకి డ్రగ్స్ మహమ్మారి!

విచ్చలవిడిగా వినియోగిస్తున్న యువత

మత్తులో నేరాలకు పాల్పడుతున్న వైనం



హైదరాబాద్, అక్టోబర్ 22 : పట్టణాలకు పరమితమైన డ్రగ్స్ మహమ్మారి పల్లెల గడపలోకి ప్రవేశించిం ది.గ్రామాల్లో కొందరు యువకులు గ్రూపులుగా ఏర్పడి డ్రగ్స్, గంజాయి సేవిస్తూ పలు నేరాలకు పాల్పడుతున్నారు. యువతను చిత్తు చేస్తున్న డ్రగ్స్, గంజాయిని అరికట్టాల్సిన అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సిద్దిపేట జిల్లా చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట, నంగునూరు మండలాల్లో డ్రగ్స్, గంజాయి తదితర మత్తుపదార్థాలను సేవించిన యువతతోపాటు మైనర్లు సైతం నేర ప్రవృత్తిలోకి దిగుతున్నారు.తాజాగా ధూళిమిట్ట మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థినిని అదే మండలంలోని మరో గ్రామానికి చెందిన ఏడుగురు యువకులు (నలుగురు మేజర్లు, ముగ్గురు మైనర్లు) బైక్‌లపై వచ్చి కొమురవెల్లికి తీసుకువెళ్లి అక్కడ ఆమెపై లైంగికదాడికి పాల్పడ్డారు. ఈ విషయం పోలీసులకు చేరడంతో విచారణ సాగిస్తున్నారు. చేర్యాల పట్టణానికి చెందిన యువకులు గంజాయిని ఇక్కడ విక్రయించేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం నుంచి తీసుకువస్తూ అక్కడి పోలీసులకు పట్టుబడి జైలుకు వెళ్లారు. పట్టణ సమీపంలోని చుంచనకోట గుట్టల్లో పలుమార్లు యువకులు గంజాయితో పోలీసులకు పట్టుబడ్డారు. అర్జునపట్ల గ్రామానికి చెందిన ఓ యువకుడు నిత్యం బైక్‌పై గంజాయిని హైదరాబాద్ నుంచి చేర్యాల ప్రాంతానికి తీసుకువస్తూ ఇక్కడ సరఫరా చేస్తుండటంతో ఎక్సైజ్ అధికారులకు దొరికిపోయాడు. చేర్యాల ప్రాంతానికి వివిధ రూపాల్లో మత్తుపదార్థాలను చేరవేస్తున్నారు. చేర్యాల పట్టణంలో కూలి పనులకు వచ్చిన బీహార్ రాష్ట్రానికి చెందిన పలువురు అక్కడి నుంచి గంజాయిని చాక్లెట్ల రూపంలో తీసుకువచ్చి ఇక్కడ విక్రయిస్తున్నారు. ఏపీతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి మత్తు పదార్థాలు ఇక్కడికి వస్తుండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి వరంగల్, కరీంనగర్, నల్లగొండ, మెదక్ జిల్లాల సరిహద్దులో ఉన్న చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాలను టార్గెట్ చేసుకుని పలువురు డ్రగ్స్, గంజాయి సరఫరాచేస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తున్నది. మత్తు పదార్థాలు సేవించిన పలువురు యువకులు మహిళలు, బాలికలు, యువతులకు మాదకద్రవ్యాలు ఇచ్చి లోబర్చుకుంటున్నారు. వారి నగ్న వీడియోలు తీసి వాటిని సోషల్ మీడియాలో పోస్టు చేస్తామంటూ బెదిరింపులకు దిగుతూ వారిపై పలుమార్లు లైంగికదాడికి దిగుతున్నారు. సిద్దిపేట జిల్లా ధూళిమిట్ట మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికను అదే గ్రామానికి చెందిన యువకులతో పాటు చేర్యాలకు చెందిన పలువురు ఫిబ్రవరి నుంచి మత్తు పదార్థాలు, ఇంజెక్షన్లు ఇచ్చి లోబర్చుకుని వీడియోలు తీసి వాటిని ఇంటర్‌నెట్‌లో పెడుతామని బెదిరిస్తూ నేటికీ అఘాయిత్యానికి పాల్పడుతున్నట్లు తెలిసింది. ఇప్పటివరకు కొన్ని మాత్రమే వెలుగులోకి వచ్చినా మరెందరో బాధితులు చెప్పుకొనేందుకు బయటకురాక నరకం అనుభవిస్తున్నట్లు సమాచారం. ధూళిమట్ట మండలంలోని రెండు గ్రామాలకు చెందిన నలుగురు మేజర్లు, ముగ్గురు మైనర్లను మద్దూరు పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. డ్రగ్స్ మహమ్మారిని అరికట్టాల్సిన ఎక్సైజ్, నార్కోటిక్ పోలీస్ బృందాలు ఏం చేస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. వెంటనే నిందితులను అరెస్ట్ చేసి, డ్రగ్స్ మహమ్మారిని అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

మూడు నెలల కనిష్ఠానికి పుత్తడి



మరో రూ.1,000 తగ్గిన తులం ధర

న్యూఢిల్లీ, అక్టోబర్ 22: బంగారం ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ లేమితోపాటు రూపాయి కరెన్సీ మరింత బలపడటంతో మదుపర్లు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాల నుంచి ఈక్విటీలకు మళ్లించడంతో వీటి ధరలు భారీగా పడిపోతున్నాయి. ఇదే క్రమంలో గురువారం బంగారం ధర మూడు నెలల కనిష్ఠ స్థాయికి పడిపోయింది. న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల గోల్డ్ ధర రూ.1,000 తగ్గి రూ.1.48 లక్షలకు పడిపోయింది. గోల్డ్‌తోపాటు వెండి ధరలు భారీగా పడిపోయాయి. కిలో వెండి ఏకంగా రూ.5,900 తగ్గి పది నెలల కనిష్ఠ స్థాయి రూ.2,07,500గా నమోదైంది. డిసెంబర్ 18, 2025న నమోదైన రూ.2,07,600 తర్వాత ఇదే కనిష్ఠ స్థాయి కావడం విశేషం.గడిచిన పది నెలల్లో వెండి ఏకంగా రూ.31,500 లేదా 13 శాతం పతనం చెందినట్టు అయ్యాయి. అలాగే ఈ ఏడాది జనవరి 29న నమోదైన రూ.4,04,500 తో పోలిస్తే సగానికి సగం తగ్గింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా బంగారంపై సెంటిమెంట్ బలహీనంగా ఉండటంతో వీటి ధరలు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ వైస్ ప్రెసిడెంట్ జతిన త్రివేదీ తెలిపారు.

ఆరు తడి పంటలే వేయండి

రైతులకు మంత్రి తుమ్మల సూచన



హైదరాబాద్, అక్టోబర్ 22 : ప్రస్తుత ఎల్ నినో కారణంగా రాష్ట్రంలోని రైతులందరూ యాసంగిలో ఆరు తడి పంటలే సాగు చేసుకోవాలని వ్యవసా య శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 'రైతు పొలాల్లోకి ఆవిష్కరణలు' అనే కార్యక్రమాన్ని గురువారం మంత్రి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రపంచమంతా ఎల్‌నినో ప్రభావం ఉన్నదని తెలి పారు. దానిని సమిష్టిగా ఎదుర్కొందామని పిలుపుని చ్చారు. రానున్న నెలల్లో తాగునీటికి సైతం చాలా ఇబ్బందులు ఏర్పడుతాయని చెప్పారు.'రైతు పొలా ల్లోకి ఆవిష్కరణలు' అనే కార్యక్రమంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఖేత్ బచావో అభియాన్ కూడా విస్తృత స్థాయిలో రైతాంగానికి చేరువ కావాలని పిలుపునిచ్చారు. శాస్త్రవేత్తల ఫలాలు రైతులకు చేరువ కావడంలో ఇంకా లోటుపాట్లున్నాయని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా వాటిని భర్తీ చేయాలని కోరారు. యూరియా వాడకాన్ని ఇంకా తగ్గించి భూమి సారా న్ని కాపాడాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు. వర్సిటీలో బోధన సిబ్బంది నియామకాలు, పీజీ, పీహెచ్‌డీ విద్యార్థుల స్కాలర్‌షిప్పుల పెంపు అంశా లను సానుకూలంగా పరిశీలిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో చిరుధాన్యాలు, పప్పు దినుసులు, నూనె గింజల సాగుకు ప్రాధాన్యం ఇవ్వా లని ఐకార్ సంస్థల ఉన్నతాధికారులు రైతాంగానికి సూచించారు. పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారం భించి రైతులకు కనీస మద్దతు ధర లభించేలా చర్య లు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో గురువారం మార్కెటింగ్‌శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రాష్ట్రంలో పత్తి సాగు, ఉత్పత్తి అంచనాలు, మార్కెట్ ధరలు, సీసీఐ కొనుగోళ్లకు చేసిన ఏర్పాట్లు, రైతులకు అందిస్తున్న సౌకర్యాలపై సమీక్షించారు. పత్తి కొనుగోళ్ల కోసం 133 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు..

సింగరేణిని ప్రైవేటీకరిస్తే ఊరుకోం

● కార్మికుల హక్కుల కోసం రాజీలేని పోరాటం

● అన్యాయం జరిగితే సహించబోం

● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

● కోల్‌బెల్ట్ ఏరియా ముఖ్యనేతలతో సమావేశం

● సింగరేణి గర్జన విజయంపై అభినందనలు



హైదరాబాద్, అక్టోబర్ 22 : 'తెలంగాణ కొంగుబంగారం సింగరేణిని ప్రైవేటీకరిస్తే ఎట్టి పరిస్థితుల్లో బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోబోదు.. సంస్థను బలహీనపరిచే దిశగా అడుగులేస్తున్న కాంగ్రె స్ సర్కార్ కుట్రలను అడ్డుకుంటాం.. ప్రభుత్వ పెద్దల అవినీతి నుంచి కాపాడుకుంటాం' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. కార్మికుల సంక్షేమంపై రాజీపడే ప్రసక్తే లేదని, వారి హక్కుల కోసం బీఆర్ఎస్ నిరంతర పోరాటం చేస్తుందని ప్రకటించారు. గురువారం తెలంగాణ భవన్‌లో కోల్‌బెల్ట్ ఏరియా బీఆర్ఎస్ ముఖ్యనేతలు, టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్, అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తదితరులతో కేటీఆర్ గోదావరిఖనిలో కార్మిక గర్జనను విజయవంతం చేసి న పార్టీ నేతలు, కార్యకర్తలను అభినందించారు. భవిష్యత్‌లోనూ ఇదే స్ఫూర్తితో ముందుకెళ్లాలని కోరారు. అనంతరం సింగరేణిలో ప్రస్తుత పరిస్థితులు, ప్రభు త్వం అనుసరిస్తున్న అస్తవ్యస్త విధానాలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, సంస్థ భవిష్యత్‌పై చర్చించారు. బీఆర్ఎస్ అనుబంధ సంఘం టీబీజీకేఎస్ ఐ లోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. గని కార్మికుల హక్కుల సాధన, సంస్థ పరిరక్షణకు పోరాటానికి సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. ఇటీవలి సభలో ప్రస్తావించిన సంస్థ ఆర్థిక వ్యవహారాలు, బొగ్గు ఉత్పత్తి తగ్గుదల, టెండర్లలో అక్రమాల ఆరోపణలు, సంస్థకు రావాల్సిన నిధులు తదితర అంశాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సమన్వయంతో గుర్తింపు సంఘం ఎన్నికల్లో సత్తాచాటాలని కోరారు. కేసీఆర్ కడుపులో పెట్టుకొని చూసుకున్న సింగరేణి కార్మికులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకొనే ప్రసక్తిలేదని కేటీఆర్ తేల్చిచెప్పారు. సింగరేణికి అన్యాయం చేస్తున్న రాష్ట్రంలోని కాంగ్రెస్, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాలను గట్టిగా నిలదీయాలని కేటీఆర్ సూచించారు. రెండు ప్రభుత్వాలు చేస్తున్న అన్యాయాన్ని కార్మిక కుటుంబాలకు విడమరచి చెప్పాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో కార్మికుల సంక్షేమానికి తీసుకున్న చర్యలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని స్పష్టంచేశారు. కార్మికులకు లాభాల వాటా, ఇచ్చిన వారసత్వ ఉద్యోగాలు, మెడికల్ బోర్డుల నిర్వహణ, కార్మిక కుటుంబాలకు కల్పించిన వైద్య సదుపాయాల గురించి వివరించాలని సూచించారు. కార్మికులకు రావాల్సిన లాభాల వాటా, పండుగల బోనస్, ఇతర ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రశ్నించాలని, కార్మికుల హకుల సాధన కోసం క్షేత్రస్థాయిలో నిరంతరం అందుబాటులో ఉండాలని విజ్ఞప్తి చేశారు. చిత్తశుద్ధితో పనిచేసినప్పుడే ప్రజల్లో విశ్వసనీయత పెరుగుతుందని పునరుద్ఘాటించారు. సింగరేణి కార్మిక సంఘం ఎన్నికలు ఎదురొనేందుకు బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సమావేశంలో చర్చించారు. సింగరేణి ప్రాంతంలో పార్టీని మరింత బలోపేతం చేయడంతోపాటు కార్మికులకు అండగా ఉండాలని కేటీఆర్ సూచించారు. కాంగ్రెస్ పాలనలో ఎదురవుతున్న సమస్యల నేపథ్యంలో కార్మికులు, సింగరేణి ప్రాంత ప్రజల్లో బీఆర్ఎస్‌కు ఆదరణ పెరుగుతున్నదని సమావేశంలో పాల్గొన్న నాయకులు అభిప్రాయపడ్డారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్మిక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గుర్తుచేసుకుంటున్నామని వివరించారు. సంస్థ పరిరక్షణ, కార్మికుల హకుల సాధన, సంక్షేమ కార్యక్రమాల పునరుద్ధరణ, టీబీజీకేఎస్ బలోపేతం లక్ష్యం గా రానున్న రోజుల్లో సమన్వయంతో ముందుకు సాగాలని నిర్ణయించారు. కార్మికులకు అండగా ఉంటూ కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాల వైఖరిని ఎండగడుతామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టంచేశారు. సమావేశంలో కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు కోలేటి దామోదర్, చిరుమల్ల రాకేశ్, నాయకులు కౌశికహరి, విజయారెడ్డి, సమ్మయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి



- ఎమ్మెల్సీ తాతా మధు..

బీఆర్ఎస్, వామపక్ష నేతల నినాదాలతో దద్దరిల్లిన 'ధర్నాచౌక్'

ఖమ్మం, అక్టోబర్ 22 : అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షుడు తాతా మధు డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో కాంగ్రెస్ ప్రభుత్వ వివక్షను నిరసిస్తూ బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం, సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్, న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ ఎదుట గురువారం మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ.. అధికార పార్టీ నేతల కనుసన్నలోనే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక జరుగుతున్నదని ఆరోపించారు.ఖమ్మం జిల్లాలో 3.50 లక్షల మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోగా.. ప్రభుత్వం మాత్రం ఆశించిన స్థాయిలో మంజూరు చేయలేదని విమర్శించారు. సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ కండువాలు కప్పుకొంటేనే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తారా?' అని ప్రశ్నించారు. పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల హక్కు అని స్పష్టం చేశారు. ఖమ్మం జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, వైరా మాజీ ఎమ్మెల్యే చంద్రావతి మాట్లాడుతూ.. గ్రామసభల నిర్ణయాలను గౌరవించాలని, లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ముఖ్యనేతలంతా కలిసి కలెక్టర్ దివాకరకు వినతిపత్రం అందించారు.

బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకుల దాడి!



- నేరేడుచర్ల విజయదుర్గ ఆలయ శోభాయాత్రలో ఘటన

నేరేడుచర్ల, అక్టోబర్ 22 : సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలో బుధవారం రాత్రి జరిగిన విజయదుర్గ శోభాయాత్రలో బీఆర్ఎస్ కార్యకర్త తమ్మిశెట్టి నరేశ్‌పై కాంగ్రెస్ నాయకులు దాడిచేశారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. నేరేడుచర్లలోని రాజీవ్‌నగర్ వార్డులో మున్సిపల్ ఎన్నికల్లో ముఖ్యనాయకుడి భార్య పోటీ చేసిన సమయంలో ఆమెకు వ్యతిరేకంగా బీఆర్ఎస్‌కు అనుకూలంగా నరేశ్ పనిచేశాడు. దీంతో కక్ష పెంచుకున్న కాంగ్రెస్ నాయకులు విజయదుర్గ శోభాయాత్రలో నరేశ్‌తో పాటు అతడి మిత్రుడిపై దాడిచేశారు.శోభాయాత్రలో విధులు నిర్వహిస్తున్న సీఐ చరమందరాజు, నేరేడుచర్ల పట్టణ ఎస్సై గోపాల్‌రెడ్డి సైతం దాడిచేసిన వారిని అడ్డుకోకుండా బాధితుడినే అర్ధరాత్రి వరకు పోలీస్ స్టేషన్‌లో ఉంచారు. గురువారం ఉదయం నరేశ్ కుటుంబసభ్యులు, వడ్డెర కులస్తులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడంతో నేరేడుచర్ల ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. వెంటనే నిందితులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సై వచ్చి ధర్నా చేస్తున్న వారితో మాట్లాడి చర్యలు తీసుకుంటామని చెప్పడంతో ఆందోళన విరమించారు.

ఏసీబీకి చిక్కిన వాటర్‌షెడ్ పీవో



జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 22 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా డీఆర్‌డీఏలోని వాటర్‌షెడ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సతీశ్‌రెడ్డి, రేగొండ మండల టెక్నికల్ ఆఫీసర్ రాజు ఏసీబీకి చిక్కారు. ఏసీబీ వరంగల్ డీఎస్పీ సాంబయ్య తెలిపిన వివరాల ప్రకారం.. రేగొండ, మల్హర్, పలిమెల మండలాల్లో భూగర్భజలాల పెంపు లక్ష్యంగా డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో పీఎంకేఎస్‌వై 2.0 కింద రాక్‌ఫిల్ డ్యామ్‌లు, లూజ్ బోల్డర్స్, ఊటకుంటలు, సేద్యపు కుంటలు, చెక్‌డ్యామ్‌ల నిర్మా ణ పనులను కాంట్రాక్టర్లకు అప్పగించారు. రే గొండ మండలం భాగిర్థిపేట, గూడేపల్లి, మదతపల్లి, నారాయణపూర్, దుంపిల్లపల్లి, పొనగల్లు గ్రామాల్లో రూ.5కోట్ల విలువైన పనులు, మల్హర్ మండలంలో రూ.3 కోట్లు, పలిమెలలో రూ.3కోట్ల పనులు పూర్తి చేశారు. రేగొండ మండలంలోని ఓ కాంట్రాక్టర్ చేసిన రూ.1.62 కోట్ల పనుల బిల్లులు క్లియర్ చే సేందుకు వాటర్‌షెడ్ పీవో సతీశ్‌రెడ్డి, టీవో రా జు లంచం డిమాండ్ చేశారు.గత్యంతరం లేక ఆ కాంట్రాక్టర్ వారు చెప్పిన బ్యాంకు ఖా తాల్లో రూ.39 లక్షలు జమచేశాడు. మరో రూ.1.34 లక్షల బిల్లు ఫైల్ సైతం కమీషన్ చెల్లిస్తేనే కదులుతుందని కాంట్రాక్టర్‌కు సూచించారు. బాధితుడు విసిగిపోయి ఏసీబీని ఆశ్రయించాడు. బ్యాంక్ లావాదేవీల రికార్డులు, వారి మధ్య జరిగిన ఫోన్ సంభాషణల రికార్డులను పరిశీలించి అవినీతిని జరిగినట్లు నిర్ధారించి పీవో సతీశ్‌రెడ్డి, టీఏ రాజును అదుపులోకి తీసుకున్నారు. వరంగల్ ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నట్లు ఏసీబీ డీఎస్పీ వెల్లడించారు. ఈ దాడుల్లో ఏసీబీ ఇన్‌స్పెక్టర్లు ఎల్. రాజు, ప్రభాకర్, పున్నం పాల్గొన్నారు.

డిండి ఎత్తిపోతలను ఆపండి

- పాలమూరు నుంచి నీళ్లు ఇచ్చేది లేదు.. తేల్చిచెప్పిన పాలమూరు మంత్రి, ఎమ్మెల్యేలు
- సచివాలయంలో మంత్రి ఉత్తమ్‌తో భేటీ
- ఎస్ఎల్‌బీసీ లేదా సాగర్ నుంచి తీసుకోవాలని సూచన



మహబూబ్‌నగర్, అక్టోబర్ 22 : పాలమూరు లిఫ్ట్ నుంచి డిండి ఎత్తిపోతల పథకానికి నీళ్లు ఇచ్చేది లేదని ఉమ్మడి పాలమూరు జిల్లా మంత్రితోపాటు ఎమ్మెల్యేలు తేల్చిచెప్పారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నుంచి నల్లగొండ జిల్లాకు నీళ్లు అందించేందుకు చేపట్టిన.. ఏదుల నుంచి డిండి పథకానికి స్వస్తి పలుకాలని సూచించారు. ఈ మేరకు ఓ మంత్రితోపాటు ఎమ్మెల్యేలు గురువారం సచివాలయంలో నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిశారు.డిండికి నీళ్లిచ్చే పథకాన్ని అంగీకరించేది లేదని వారు తేల్చిచెప్పినట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పాలమూరు ఎత్తిపోతల పథకం నుంచి డిండి ద్వారా నల్లగొండ జిల్లాకు నీళ్లు తరలించాలని ప్రతిపాదించింది. ఈ మేరకు రూ.1,800 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించాలని సర్కార్ ఆదేశించింది. వనపర్తి జిల్లా ఏదుల రిజర్వాయర్ నుంచి నేరుగా కాలువ ద్వారా డిండి రిజర్వాయర్‌లోకి నీటిని మళ్లించి అక్కడి నుంచి నల్లగొండ జిల్లాకు సాగునీటిని ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రతిపాదించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల నుంచి నల్లగొండ జిల్లాకు నీటి తరలించే విషయమై కొంతకాలంగా అధికార పార్టీలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. ఈ నేపథ్యంలో మంత్రి జూపల్లి కృష్ణారావు నేతృత్వంలో ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన మెజారిటీ ఎమ్మెల్యేలు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని కలిసి ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని గట్టిగా కోరినట్టు సమాచారం. ఇప్పటికే పాలమూరు జిల్లాకు నీళ్లు రావడంలేదని.. ఒకవేళ వచ్చిన నీటిని వచ్చినట్టే డిండికి తరలిస్తే మళ్లీ ఉమ్మడి పాలమూరు జిల్లా రైతాంగం నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుందని ఊహించిన కాంగ్రెస్ నేతలు మూకుమ్మడిగా సర్కార్‌పై ఒత్తిడి తీసుకువచ్చారు.అవసరమైతే నల్లగొండకు ఎస్ఎల్‌బీసీ లేదా నాగార్జునసాగర్ ద్వారా నీటిని పంపింగ్ చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీలో డిండి ఎత్తిపోతల పథకంపై ఇటు పాలమూరు అటు నల్లగొండ జిల్లా ప్రజాప్రతినిధుల మధ్య అగ్గి రాజేసినట్లయింది. అయితే డిండి ప్రతిపాదనను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు తీవ్రంగా వ్యతిరేకించడంతో ఈ పథకాన్ని ఆపేస్తున్నామని ఉత్తమ్ భరోసా ఇచ్చినట్టు తెలుస్తున్నది.

డీఆర్డీఏ కార్యాలయంలో ఏసీబీ మెరుపు దాడులు..

రూ.39 లక్షలకు పైగా లంచం వసూలు



హైదరాబాద్, అక్టోబర్ 22 : తెలంగాణలో ఏసీబీ అధికారుల దాడులు ఉధృతం అవుతున్నాయి. తాజాగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గ్రామీణాభివృద్ధి సంస్థలో ఏసీబీ అధికారులు రైడ్ చేశారు. ఓ కాంట్రాక్టర్ నుంచి భారీ మొత్తంలో లంచం తీసుకున్నారన్న ఆరోపణలపై ప్రాజెక్టు అధికారి సతీష్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ రాజును అదుపులోకి తీసుకున్నారు. ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన పనుల్లో భాగంగా రూ. 39 లక్షల 14 వేల రూపాయల బదిలీ వ్యవహారంపై వచ్చిన ఫిర్యాదు మేరకు 2026 అక్టోబర్ 22 న తనిఖీలు నిర్వహించి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు ఏసీబీ అధికారులు స్పష్టం చేశారు. విచారణలో అధికారులు సతీష్ రెడ్డి, రాజు కలిసి కాంట్రాక్టర్ నుంచి యూపీఐ ఐడీల ద్వారా రూ. 39.17 లక్షల రూపాయలను ఆన్ లైన్ ద్వారా బదిలీ చేయించుకున్నట్లు తేలింది. అలాగే ఈ లావాదేవీలకు సంబంధించిన బ్యాంక్ స్టేట్ మెంట్స్, వాట్సాప్ చాట్ రికార్డులను కూడా కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులకు అందించాడు. ఈ నగదుతో పాటు పెండింగ్ బిల్లులను క్లియర్ చేయడానికి మరో 25 శాతం ఇవ్వాలని సతీష్ రెడ్డి డిమాండ్ చేసినట్లు తేలింది. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు సతీష్ రెడ్డి, రాజులను అరెస్ట్ చేశారు. ఇందుకు సంబంధించిన విషయాలను ఏసీబీ డీఎస్పీ సాంబయ్య వెల్లడించారు. తదుపరి చర్యల్లో భాగంగా నిందితులను వరంగల్ లోని ఏసీబీ కోర్టులో హాజరుపర్చనున్నట్లు స్పష్టం చేశారు. ఇదిలాఉంటే ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ ఉద్యోగి అయినా లంచం కోసం వేధిస్తే భయపడకుండా ఫిర్యాదు చేయాలని ఏసీబీ అధికారులు సూచనలు చేస్తున్నారు. ఇందుకోసం 1064 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని పేర్కొన్నారు. లంచం డిమాండ్ చేసినట్లు ఎదురైతే సంబంధిత వివరాలతో ఏసీబీని సంప్రదించాలని పలు సూచనలు చేశారు. వ్యక్తిగత గోప్యత, భద్రత దృష్ట్యా ఫిర్యాదు దారుడి పేరు, ఇతర వివరాలు గోప్యంగా ఉంటాయని స్పష్టం చేశారు. ఇక ఇటీవలి కాలంలో తెలంగాణలో అధిక సంఖ్యలో ఉద్యోగులు.. ఏసీబీ అధికారుల చేతికి చిక్కుతున్న సంగతి తెలిసిందే..

బతుకమ్మ పూల వ్యర్థాలతో బయో కంపోస్ట్..

వరంగల్ జీడబ్ల్యూఎంసీ సూపర్ ప్లాన్!



హైదరాబాద్, అక్టోబర్ 22 : తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక బతుకమ్మ పండుగ. తొమ్మిది రోజుల పాటు రంగురంగుల పూలతో మహిళలు చేసుకునే పూల జాతర బతుకమ్మ. కానీ పండుగ ముగిసాక ఆ టన్నుల కొద్దీ పూల వ్యర్థాలు అలా నిరుపయోగంగా మారిపోతాయి. కానీ వరంగల్‌లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఈ వ్యర్థాలను సంపదగా మారుస్తూ రాష్ట్రానికి ఆదర్శంగా నిలు స్తోంది. వరంగల్, హనుమకొండ, కాజీపేట ట్రైసిటీస్ పరిధిలో బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న మహిళలు బతుక మ్మలను పేర్చటానికి ఉపయోగించిన పూలను వృధాగా పోనివ్వకుండా సంపదగా మార్చే పనిలో ఉంది. తాజాగా బతుకమ్మ పండుగకు గ్రేటర్ వరంగల్ పరిధిలో బంతి, చా మంతి, గునుగు, తంగేడు, సీతజడ, గుమ్మడి, గులాబీ వంటి పూలు సుమారు 60 టన్నుల మేర వినియోగించినట్లు అధికారులు గుర్తించారు. ఎనిమిది రోజుల పాటు మైదానా ల్లో ఆడి పడేసిన పువ్వులు, సద్దుల బతుకమ్మ నాడు చెరు వులు, కుంటల్లో నిమజ్జనం చేసిన పూలను శానిటేషన్ సిబ్బంది ఎప్పటికప్పుడు సేకరించారు. ఇప్పటివరకు దాదా పు 40 టన్నుల పూల వ్యర్థాలను ఒడ్డుకు చేర్చి ప్రాసెసింగ్ కేంద్రాలకు తరలించారు. ఆలయాలు, పూల మార్కెట్ల నుంచి వచ్చే వ్యర్థాలను కూడా వీటికి జత చేస్తున్నా రు. సేకరించిన పూల వ్యర్థాలను నగరంలోని ఆరు ప్రత్యేక కేంద్రాల్లో ప్రాసెస్ చేస్తున్నారు. మొదట పూలలో కలిసిపో యిన ప్లాస్టిక్ కవర్లు, దారాలు, రిబ్బన్లు, ఇతర వ్యర్థాలను వేరు చేస్తారు. ఆ తర్వాత శుద్ధి చేసిన పూలను గుంతలు, తొట్టెల్లో నింపి శాస్త్రీయ పద్ధతిలో బయో కంపోస్ట్‌గా మారుస్తారు. నిర్దిష్ట గడువులో సేంద్రియ పోషకాలు సమృద్ధిగా ఉండే పచ్చి ఎరువు సిద్ధమవు తుంది.ఈ బయో కంపోస్ట్‌ను గ్రేటర్ వరంగల్ పరిధిలోని అర్బన్ ప్లాంటేషన్, పార్కులు, డివైడర్లపై ఉన్న మొక్కలకు ఎరువుగా వాడుతున్నారు. రసాయన రహిత సాగు వైపు మొగ్గు చూపే రైతులకు, నగర పౌరులకు నామమాత్రపు ధరకే లేదా ఉచితంగా సరఫరా చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. భూమి నుంచి ఎదిగిన మొక్కలకు పూచిన పువ్వులను మళ్లీ భూమాతకు బలాన్నిచ్చే సేంద్రియ ఎరువుగా మార్చడం పట్ల ప్రజలు, పర్యావరణవేత్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.పండుగల సమయంలో పూల వ్యర్థాలు పర్యావరణానికి భారం కాకుండా సద్వినియోగం చేసుకో వడం మంచి పద్ధతి అని పర్యావరణవేత్తలు చెప్తు న్నారు. హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీ కూడా బతుకమ్మ పూల వ్యర్థాలను కంపోస్ట్‌గా మార్చే కార్యక్రమం చేపట్టింది. వ్యర్థాల నిర్వహణలో వరంగల్ మున్సిపల్ యంత్రాంగం చూపిన చొరవ ఇతర నగరాలకు ఆదర్శంగా నిలుస్తోంది. సంప్రదాయాలను కాపాడుతూనే పర్యావరణాన్ని రక్షించే ఇలాంటి చర్యలు మరింత పెరగాలి. బతుకమ్మ పూలు కేవలం పూజలకే కాకుండా భూమికి బలం ఇచ్చే ఎరువుగా మారడం నిజంగా హర్షించదగిన విషయం.

మిల్లర్ల దగాపై రైతన్న ఆగ్రహం

సిరిసిల్ల జిల్లా నామాపూర్‌లో రాస్తారోకో



ముస్తాబాద్, అక్టోబర్ 22 : రైస్ మిల్లుల నిర్వాహకులు సిండికేట్‌గా మారి ధాన్యం ధరలు తగ్గించి అన్యాయం చేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం వారు రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామాపూర్ శివారులోని ఎక్స్‌రోడ్డు వద్ద పెద్ద సంఖ్యలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. రెండు రోజుల కిందటి వరకు సన్నరకం ధాన్యానికి రూ.3,150, దొడ్డు రకానికి రూ.2,250 ధర పెట్టిన రైస్ మిల్లుల యజమానులు గురువారం సన్న రకానికి రూ.2,700, దొడ్డు రకానికి రూ.2 వేలు ఇస్తామనడం సరికాదని అన్నారు.మొదట మండలంలోని రైతుల ధాన్యం కొన్న తరువాతే సరిహద్దులో ఉన్న ఇతర జిల్లాల దిగుబడులు కొనాలని డిమాండ్ చేశారు. ప్రధాన రహదారిపై మూడు గంటలపాటు ఆందోళన చేపట్టడంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. ఎస్సై జ్యోతి, డిప్యూటీ తహసీల్దార్లు రజిత, సత్యనారాయణ, అధికారులు అక్కడికి చేరుకొని రైతులను శాంతింపజేశారు. మిల్లర్లతో మాట్లాడి న్యాయం చేస్తామని వారు హామీ ఇచ్చారు.

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణ సంస్కృతికి ప్రతీక అలయ్ బలయ్

ఈ వేడుకల ద్వారా సజీవంగా ఉంచుతున్న దత్తాత్రేయ కృషి ప్రశంసనీయమన్నారు.ఈ మేరకు మోదీ.. దత్తాత్రేయకు ప్రత్యేకంగా లేఖ రాశారు. ఈ ఏడాది అలయ్ బలయ్ సమ్మేళనానికి 'సషామ్‌ముక్త్ భారత్.. వికసిత్ భారత్ 2047'అనే ఇతివృత్తాన్ని ఎంచుకోవడం జాతీయ సంకల్పాన్ని గుర్తుచేస్తోందని మోదీ పేర్కొన్నారు. కాగా, హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో అలయ్ బలయ్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ బండారు విజయలక్ష్మి నేతృత్వంలో గురువారం వేడుకను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా మాట్లాడుతూ డ్రగ్స్ నియంత్రణ సమష్టి బాధ్యతని అన్నారు. ఇది ఒక్క పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, విద్యాసంస్థలు, ప్రభుత్వ యంత్రాంగం, సామాజిక, స్వచ్ఛంద సంస్థలు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తుకు డ్రగ్స్ ముప్పులా మారుతున్నాయని పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా ఆందోళన వ్యక్తం చేశారు. కుటుంబ సంపద, స్నేహ సంపద ప్రతీ ఒక్కరికీ ముఖ్యమని మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు.

12 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోతుంది

కలెక్టర్లకు నిధులు విడుదల చేస్తున్నారు.. కానీ ఇంతవరకు మన తెలంగాణ ప్రభుత్వం కరువు మండలాలు ప్రకటించలేదు.. తక్షణ ఆర్థిక సాయం ప్రకటించలేదు.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం లేదు.. విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాల విషయంలో ఫెయిల్ అయిపోయారన్నారు. ఇయ్యాళ్ల కొందామంటే కరెంట్ లేదని రేవంత్ రెడ్డి బీద అరుపులు మాట్లాడుతున్నారని హరీశ్ రావు మండిపడ్డారు.

ఫ్రాన్స్ అల్లర్లు, ఢిల్లీ నిరసనల వెనుక ఒకే గ్లోబల్ నెట్‌వర్క్!

డిజిటల్ దర్యాప్తు నివేదిక ప్రకారం ఫ్రాన్స్ విద్యార్థి నిరసన ఉద్యమంతో సంబంధం ఉన్న 50 సంస్థలను గుర్తించారు. వీటిలో కమ్యూనిస్టు, సోషలిస్టు, వామపక్ష సమూహాలు ఉన్నాయి. పాఠశాలల దుస్థితిపై జరుగుతున్న నిరసన ప్రదర్శనలను తమ విస్తృత రాజకీయ, సైద్ధాంతిక అజెండాలను ముందుకు తీసుకెళ్లడానికి ఇవి వాడుకుంటున్నాయని నివేదిక ఆరోపించినట్టు ఏఎన్ఐ వార్తాసంస్థ పేర్కొంది. ఫాక్స్ న్యూస్ జర్నలిస్ట్ ఆస్రా క్యూ నోమానీ ప్రచురించిన ఈ పరిశోధన దీనిని ఒక అంతర్జాతీయ నిరసన కార్యాచరణ వ్యవస్థగా అభివర్ణించింది.ఈ బృందాలు సరిహద్దులు దాటి నిరసన సందేశాలను వ్యాప్తి చేయడానికి, విభిన్న స్థానిక సమస్యలతో కూడిన ఉద్యమాలను అనుసంధానిం చడానికి సహాయపడుతున్నాయని పరిశోధన నివేదిక పేర్కొంది. దీని ప్రకారం పరిశోధనలో గుర్తించిన 50 సంస్థల్లో కేవలం 15 మాత్రమే విద్యార్థి లేదా యువజన సంఘాలు కాగా, మిగిలిన 35 సంస్థల్లో కార్మిక సంఘాలు, కమ్యూనిస్టు, సోషలిస్టు సంస్థలు, రాజకీయ పార్టీలు, పౌర హక్కుల సంఘాలు, ఇతర సామాజిక సంస్థలు ఉన్నాయి. ఈ నెట్‌వర్క్ ఫ్రాన్స్‌కే పరిమితం కాకుండా అమెరికా, బ్రిటన్, గ్రీస్, బ్రెజిల్, భారత్ వంటి దేశాలకు కూడా విస్తరించిందని ఫాక్స్ న్యూస్ డిజిటల్ నివేదిక తెలిపింది. ఇక్కడ సంస్థలు మద్దతుదారులను సమీకరిస్తూ, సమ్మెలకు పిలుపునిస్తూ, అంతర్జాతీయ మీడియా సంస్థల ద్వారా ప్రదర్శనలను విస్తృతం చేస్తున్నాయని పేర్కొంది. ఫ్రాన్స్‌కు చెందిన విద్యార్థులు, పరిశోధకులు, నిపుణుల సంస్థ ఇండియన్ అలయన్స్ పారిస్ సోషల్ మీడియాలో ఫ్రెంచ్ ప్రదర్శనలను ప్రోత్సహించిందని, భారత్‌లోని విద్యార్థుల నిరసనలతో వాటిని పోల్చిందని ఆ నివేదిక తెలిపింది. ఇండియన్ అలయన్స్ పారిస్ రెండు దేశాల్లోని యువ నిరసనకారులకు మద్దతు తెలుపుతూ జెన్‌జీకి: ఫ్రాన్స్‌లో, భారత్‌లో ఈ రోజుకు బ్రావో(శభాష్) అని ఎక్స్‌లో ఒక సందేశాన్ని పోస్ట్ చేసినట్టు ఫాక్స్ న్యూస్ పేర్కొంది. ఫ్రెంచ్ ప్రదర్శనలను, భారత్‌లోని విద్యార్థుల నిరసనలతో పోల్చినట్టు నివేదిక పేర్కొంది. ఈనెల 6న రాహుల్ గాంధీని నిర్బంధిస్తున్న క్లిప్‌ను పోస్ట్ చేస్తూ పార్లమెంట్‌లోని ప్రతిపక్ష నాయకుడిని న్యూఢిల్లీలో అరెస్టు చేస్తున్నారు. భారత ప్రభుత్వానికి సిగ్గుచేటు. ఢిల్లీ ప్రభుత్వానికి సిగ్గుచేటు అని ఇండియన్ అలయన్స్ పారిస్ రాసింది. న్యూఢిల్లీ: సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, సర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని సంయుక్త కిసాన్ మోర్చా, పీపుల్ ఎగనెస్ట్ ఎస్ఐఆర్ వేదిక పిలుపునిచ్చాయి. దేశవ్యాప్తంగా రద్దు చేసిన సుమారు 13.41 కోట్ల మంది పౌరుల ఓటుహక్కును పునరుద్ధరించాలని అవి డిమాండ్ చేశాయి. సర్‌కు వ్యతిరేకంగా శుక్రవారం అన్ని జిల్లా, తహసీల్ కేంద్రాలు, రాష్ట్ర రాజధానుల్లో నిరసనలు చేపట్టాలని కోరాయి. అలాగే రాజధాని ఢిల్లీలో ఎన్నికల సంఘం కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించాలని పిలుపునిచ్చాయి.

కాంగ్రెస్‌మరో 30 ఏళ్లు అధికారంలోకి రాదు

విషయాన్ని దేశం మొత్తం అర్థం చేసుకుంది.కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలోని ప్రభుత్వం అధికారం చేపట్టేటప్పటికే.. అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ తన ఉనికి కోల్పోయింది. అనేక సందర్భాల్లో కోర్టులు రాహుల్‌కు అనుకూలంగా తీర్పు ఇస్తే అప్పుడు న్యాయం అంటారు.. అదే వ్యతిరేకంగా తీర్పు వస్తే కోర్టుల్నే ప్రశ్నిస్తారు. ఈ రకమైన ద్వంద ప్రమాణాలు పని చేయవు. ఢిల్లీ ప్రజల మనసు మార్చబోవు. ఢిల్లీలో 30 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్, కేజ్రీవాల్ ప్రభుత్వాలు పూర్తి వ్యర్థాల్ని యమునా నదిలో వదిలేశారు.హరియాణా, యూపీ నుంచి కాలుష్య వర్థాలు, కలుషిత నీరు నదిలో కలిసింది. అందుకే హరియాణా, యూపీ ప్రభుత్వాలతో కలిసి ఢిల్లీలోని బీజేపీ ప్రభుత్వం సమన్వయంతో పని చేస్తోంది. 2029లోపు యమునా నదిని ప్రక్షాళన చేయాలని భావిస్తోంది. పంజాబ్‌లో ఆప్ పాలనలో డ్రగ్స్ వ్యాపారం బాగా వృద్ధి చెందింది అని అమిత్ షా ఆరోపించారు.

ఏపీలో మున్సిపల్ ఎన్నికలకు తాత్కాలిక బ్రేక్

అడ్డంకులు ఎదురయ్యాయన్న ఫిర్యాదులపై సుప్రీంకోర్టు బుధవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఎస్ఈసీ తాజా ఉత్తర్వులు వెలువరించింది. హిం సాత్మక ఘటనలు చోటుచేసుకున్న 19 ప్రాంతాలపై ప్రధానంగా దృష్టి సారించిన ప్పటికీ, తాజా నిర్ణయంతో రాష్ట్రంలోని మొత్తం 100 పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల తదుపరి ప్రక్రియ నిలిచిపోయింది. సుప్రీంకోర్టు ఆదే శాల మేరకు ఈ నెల 25వ తేదీ వరకు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రక టించకూడదని ఎస్ఈసీ అధికారులను ఆదేశిం చింది. హింస, శాంతిభద్రతల సమస్యల కారణంగా నామినేషన్లు దాఖ చేయలేకపోయిన అభ్యర్థుల ఫిర్యాదులను ఆధారాలతో సహా పరిశీలించాలని సూచించింది.

సూపర్ ఎల్‌నినో వచ్చినా విద్యుత్ కొరత రావొద్దు

చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వచ్చే నెల నుంచి బొగ్గు సరఫరా అవుతుందని తెలిపారు. యాదాద్రి విద్యుత్ కేంద్రంలోని 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన నాలుగు యూనిట్లు ఇప్పటికే విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాయి. ఐదో యూనిట్‌ను ఈ నెల 20న గ్రిడ్‌కు అనుసంధానించామని అధికారులు తెలిపారు. మిగిలిన సాంకేతిక, నిర్వహణాపరమైన సమస్యలను పరిష్కరించి పూర్తిస్థాయి వాణిజ్య కార్యకలాపాల్లోకి త్వరలోనే తీసుకొస్తామని చెప్పారు.

20 లక్షల ఎకరాల్లో ఎండిన పంటలు..



నట్టేట ముంచుతున్నదని మండిపడుతున్నారు. కరువుతో అల్లాడుతున్న రైతులను కాంగ్రెస్ పార్టీ దూరం పెట్టింది. కాగా తామున్నామంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తున్నది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాష్ట్రవ్యాప్తంగా ఎండిన పంట పొలాలను పరిశీలిస్తున్నారు. రైతులకు భరోసా కల్పిస్తున్నారు. ప్రభుత్వం చేయాల్సిన పనిని ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేస్తుండటం గమనార్హం. ఇటీవలే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాగర్ కర్నూల్ జిల్లా ఇటిక్యాల గ్రామ శివారులో ఎండిపోయిన పంటలను పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పారు.బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ లీడర్ హరీశ్‌రావు గురువారం సిద్దిపేటలో ఎండిన పొలాలను పరిశీలించి రైతులను ఓదార్చారు. నల్లగొండ జిల్లా తెలకంటిగూడెం గ్రామంలో సాగునీరు అందక ఎండిపోయిన పంటల పొలాలను మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పరిశీలించారు. కొల్లాపూర్ ప్రాంతంలోని శింగవరం, గోపులాపూర్ గ్రామాల్లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఎండిన పంటలను పరిశీలించారు. జూరాల ఆయకట్టు కింద నీరు అందకపోవడంతో రైతులు పడుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ఎండిన పొలాలను పరిశీలించారు. ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పలు ప్రాంతాల్లో పర్యటించి ఎండిన పొలాలను పరిశీలించి రైతులకు భరోసా కల్పించారు. ఇలా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మం త్రులు వారి ప్రాంతాల్లో పర్యటిస్తూ ఎండిన పొలాలను పరిశీలిస్తూ రైతులకు ధైర్యం చెప్తున్నారు. రైతులకు పంటనష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

"కాక్రోచ్‌ల పిలుపుతో సంబంధం లేదు"-

ఢిల్లీ హైకోర్టులో నేహా బోరా షాకింగ్ ..!



న్యూఢిల్లీ, అక్టోబర్ 22: ఢిల్లీ నిరసనల సందర్భంగా అక్టోబర్ 16న తనను నిర్బంధించిన అనంతరం పోలీసులు జారీ చేసిన నోటీసును సవాల్ చేస్తూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ూxూూ) అధ్యక్షురాలు నేహా బోరా దాఖలు చేసిన పిటిషన్ పై ఢిల్లీ హైకోర్టులో వాదనలు పూర్తయ్యాయి. తాను కాక్రోచ్ జనతా పార్టీ నిరసన పిలుపులో పాలుపంచుకోలేదని వాదనల సందర్భంగా ఆమె తేల్చిచెప్పేశారు. ఆమె ఎలాంటి నేరం చేయలేదని గానీ, శాంతిభంగంగా పరిగణించబడే ఏ కార్యకలాపంలోనూ పాల్గొనలేదని గానీ న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో తీర్పును రేపు సాయంత్రానికి కోర్టు రిజర్వు చేసింది. ఢిల్లీ నిరసనల కేసులో 10 వేల పూచీకత్తుపై సంతకం చేయాలని, శాంతిభద్రతలను కాపాడాలని ఆదేశిస్తూ స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ జారీ చేసిన నోటీసును సవాలు చేస్తూ నేహా బోరా ఈ పిటిషన్ దాఖలు చేశారు. అక్టోబర్ 16న మండి హౌస్ వైపు పాదయాత్ర చేస్తుండగా నిర్బంధించి, విడుదల చేసిన ఒక రోజు తర్వాత అక్టోబర్ 18న నేహాకు ఈ నోటీసు పంపారు. జంతర్ మంతర్ ను నిరసనల ప్రాంతంగా డీనోటిఫై చేసిన తర్వాత కూడా అక్కడికి వెళ్లేలా జనాన్ని రెచ్చగొట్టిందని, అలాగే నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నప్పటికీ కన్నాట్ ప్లేస్‌కు వెళ్లమని కూడా రెచ్చగొట్టారని ఆమెపై అభియోగాలు ఉన్నాయి. దీంతో బోరా తరఫున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణన్.. అక్టోబర్ 16వ తేదీ సాయంత్రం మండి హౌస్‌కు చేరుకున్న కేవలం 10 నుంచి 15 నిమిషాలకే ఆమెను అదుపులోకి తీసుకున్నారని కోర్టుకు తెలిపారు. ఆ రోజున ఆమె శాంతిభంగంతో సహా ఎలాంటి నేరం చేయలేదని వాదించారు. సాయంత్రం 5 గంటలకు మండి హౌస్‌లో సమావేశం గురించి ప్రకటిస్తూ పెట్టిన ఒక సోషల్ మీడియా పోస్ట్‌ను ప్రస్తావిస్తూ.. ఆ పోస్ట్‌లో కేవలం ఈరోజు సాయంత్రం 5 గంటలకు కలుద్దామని మాత్రమే ఉందన్నారు. ఆ పోస్ట్‌లో హింసకు పిలుపు, ప్రజాశాంతికి భంగం కలిగించే ప్రయత్నం లేదా నేరం చేయడానికి సమావేశం కావాలని ఆహ్వానం వంటివి ఏవీ లేవని గుర్తుచేశారు. నోటీసులో పేర్కొన్న కారణాలను ప్రస్తావిస్తూ జారీ చేసిన అసలు ఉత్తర్వులో ఈ అంశాలలో ఏవీ చేర్చలేదన్నారు. బోరా కార్యకలాపాలు శాంతియుతంగానే ఉన్నాయని వాదించారు. ప్రభుత్వ మార్పుపై ఆమె చేసిన వ్యాఖ్యలపై వాదిస్తూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వం మారడంలో తప్పేముందని శంకరనారాయణన్ అడిగారు. దీనిని కేంద్రం వ్యతిరేకిస్తూ, ప్రభుత్వం మారడం అనేది కేవలం ఓట్ల ద్వారా మాత్రమే జరగాలని, ఢిల్లీ నడిబొడ్డున అరాచక శక్తుల ద్వారా కాదని స్పష్టం చేసింది.

ప్రధాని మోదీకి సడెన్ గా ఫోన్ చేసిన ఇజ్రాయెల్ ప్రధాని..

న్యూఢిల్లీ, అక్టోబర్ 22:

ప్రస్తుతం పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు.. భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేశారు. ఇజ్రాయెల్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరు కావాలని కోరారు. ఇటీవల ఫ్లై దుబాయ్ విమాన ఘటనలో దాదాపు 180 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన భారత ఫైలట్ స్మిత్ మచ్చర్ తో కలిసి ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రారంభించాలని ఆయన కోరారు. ప్రధాని మోదీతో ఫోన్ లో మాట్లాడిన అనంతరం నెతన్యాహు సామాజిక మాధ్యమం అయిన ఎక్స్ వేదికగా ఇందుకు సంబంధించిన విషయాలను వెల్లడించారు. ఇక ఇండిపెండెన్స్ డే వేడుకలకు తనను ఆహ్వానించినందుకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలియజేశారని.. అలాగే ఇరు దేశాలు కౌంటర్ టెర్రరిజంపై కలిసి కట్టుగా పోరాటం చేయాలని విజ్ఞప్తి చేశారని నెతన్యాహు వివరించారు. ఇరు దేశాల మధ్య ఉన్న బలమైన, చిరకాల సంబంధాలను మోదీ ప్రశంసించినట్లు తెలిపారు. " నేను నా స్నేహితుడు భారత ప్రధాని నరేంద్ర మోదీతో మాట్లాడాను. ఇజ్రాయెల్ స్వాతంత్ర్య దినోత్సవ



వేడుకల సందర్భంగా కెప్టెన్ స్మిత్ మచ్చర్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన వెలిగించాలని కోరాను. నా ఆహ్వానంపై ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. నేలపై.. ఆకాశంపైనా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఇరు దేశాలు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఇక ఇరు దేశాల మధ్య దశాబ్దాలుగా ఉన్న బలమైన సంబంధాలను ప్రధాని మోదీ కొనియాడారు" అని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు. ఇక ఇదే విషయంపై ప్రధాని మోదీ పలు విషయాలను వెల్లడించారు. పశ్చిమాసియాలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో మాట్లాడినట్లు తెలిపారు. ఇరు దేశాల మధ్య సత్సంబంధాలు మరింత దృఢంగా మారేందుకు తగిన తోడ్పాటు అందించాలని నిర్ణయానికి వచ్చినట్లు పేర్కొన్నారు. అలాగే వీలైనంత త్వరగా పశ్చిమాసియాలో శాంతి స్థాపనకు అవసరమైన అంశాలపైన చర్చించినట్లు స్పష్టం చేశారు. వీటితోపాటు ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో పరస్పర సహకారం, భద్రతా అంశాలపై సమన్వయంపై మాట్లాడినట్లు తెలిపారు. మరోవైపు సెప్టెంబర్ 30 న ఫ్లై దుబాయ్ విమాన ప్రమాదం ఘటనలో భారత పైలట్ స్మిత్ మచ్చర్ తోటి పైలట్ చేతిలో తీవ్రంగా గాయపడినా ప్రాణాలకు తెగించి విమానంలోని దాదాపు 180 మంది ప్రయాణికులకు కాపాడారు. ఇక స్మిత్ మచ్చర్ ధైర్యసాహసాలు, తెగువపై భారత, ఇజ్రాయెల్ ప్రధానులు ప్రశంసలు కురిపించారు. అంతేకాక స్మిత్ మచ్చర్ ను ఇజ్రాయెల్ అత్యున్నత పౌర శౌర్య పురస్కారంతో సత్కరించనుంది. 'ప్రెసిడెన్షియల్ అవార్డ్ ఫర్ సివిలియన్ హీరోయిజం' కు ఆయన్ను ఎంపిక చేసినట్లు ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్ ఇటీవల వెల్లడించిన సంగతి తెలిసిందే.

భారత్ నిర్ణయం వెనుక అమెరికా బెదిరింపులు? ట్రంప్ మంత్రి క్లారిటీ..!

న్యూఢిల్లీ, అక్టోబర్ 22: అమెరికా-ఇరాన్ యుద్ధం కొనసాగుతున్న సమయంలో అంతర్జాతీయంగా చమురు ధరలు ఆకాశాన్నంటాయి. ఈ నేపథ్యంలో భారత్ తన ముడి చమురు దిగుమతుల్ని వైవిధ్య పరచాలని నిర్ణయం తీసుకుంది. అప్పటివరకూ రష్యా నుంచి డిస్కౌంట్ పై అందుతున్న చమురును కాదని ఇతర మార్గాలపై దృష్టిపెట్టింది. దీని వెనుక అమెరికా (ఖూ) బెదిరింపులు ఉన్నాయన్న చర్చ జరుగుతోంది. దీనిపై అమెరికా విదేశాంగశాఖ మంత్రి మార్కో రూబియో క్లారిటీ ఇచ్చారు. ఇండియా టుడేకు ఇచ్చిన ఎక్స్ క్లూజివ్ ఇంటర్వ్యూలో మార్కో రూబియో భారత్ చమురు దిగుమతుల వైవిధ్యం నిర్ణయం వెనుక ఉన్న కారణాలను వివరించారు. ముడి చమురు దిగుమతులను వైవిధ్యపరచాలన్న భారతదేశపు నిర్ణయం, అమెరికా ఒత్తిడి వల్ల కాకుండా, దాని స్వంత ప్రయోజనాల దృష్ట్యానే తీసుకున్నట్లు రూబియో స్పష్టం చేశారు. మూడు రోజుల భారత పర్యటనలో ఉన్న రూబియో.. ఒకే సరఫరాదారుపై ఎక్కువగా ఆధారపడటం వల్ల దేశాలు అంతరాయాలకు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. భారతదేశం తన ఇంధన పోర్ట్‌ఫోలియోను వైవిధ్యపరచడంలో నిజమైన పురోగతి సాధించిందని ఆయన పేర్కొన్నారు. అది బెదిరింపుల వల్లనో లేదా అలాంటి ఇతర కారణాల వల్లనో చేయలేదన్నారు. రష్యా ముడి చమురు కొనుగోళ్ల విషయంలో డొనాల్డ్ ట్రంప్‌తో విభేదాలు ఉన్నందున, ఈ అంశం భారతదేశానికి మరింత సున్నితమైనదిగా భావిస్తున్నారు. గతేడాది భారత్ రష్యా చమురును కొనుగోలు చేస్తోందంటూ,



ట్రంప్ భారతీయ వస్తువులపై అదనంగా 25 శాతం సుంకాన్ని విధించడం ద్వారా మొత్తం సుంకాన్ని 50 శాతానికి పెంచారు. ఈ ఆదాయం ఉక్రెయిన్‌లో రష్యా చేస్తున్న యుద్ధానికి ఆజ్యం పోస్తోందని అమెరికా ఆరోపించగా, ట్రంప్ సహాయకుడు పీటర్ నవారో అయితే భారతదేశాన్ని క్రెమ్లిన్‌కు ఒక లాండ్రోమాట్ అని అభివర్ణించారు. ఈ ఏడాది ప్రారంభంలో ఆ అదనపు సుంకాన్ని ట్రంప్ తొలగించారు. అయితే రష్యానే భారత్ కు అతిపెద్ద సరఫరాదారుగా ఉన్నప్పటికీ, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల మధ్య తన ముడి చమురు దిగుమతులను పెంచుకున్న తరుణంలో ఈ చర్య తీసుకున్నారు. భారత చమురు కొనుగోళ్లలో రష్యా వాటా 46.6 శాతం నుండి 33.5 శాతానికి తగ్గిందని గణాంకాలు సూచిస్తున్నాయి. ఇదే అంశంపై గత వారం కేంద్ర మంత్రి హర్దీప్ పూరి మాట్లాడుతూ.. తన ముడి చమురు అవసరాలలో 80 శాతం పైగా దిగుమతి చేసుకునే భారత్.. తన సరఫరా నెట్‌వర్క్‌ను 27 దేశాల నుండి 41 దేశాలకు విస్తరించిందని స్పష్టం చేశారు.

ఏపీ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ తేదీ మార్పు

ఎస్ఈసీ కీలక నిర్ణయం..!



న్యూఢిల్లీ, అక్టోబర్ 22: ఏపీలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ముఖ్యంగా మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ సందర్భంగా 19 చోట్ల హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవడం, వీటిపై వైఎస్సార్సీపీ సుప్రీంకోర్టును ఆశ్రయించడం, సుప్రీంకోర్టు ఆదేశాల అమలు పేరుతో మొత్తం 100 చోట్ల మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను ఎస్ఈసీ ఆపేయడం జరిగాయి. ఇప్పుడు వాటికి కొనసాగింపుగా ఇవాళ జిల్లాల ఎస్పీలు, కలెక్టర్ల నుంచి నివేదికలు తెప్పించుకున్న తర్వాత అధికారులతో మూడు గంటల పాటు భేటీ అయిన ఎస్ఈసీ.. మున్సిపల్ ఎన్నికలకు కొత్త తేదీని ఖరారు చేశారు.ఏపీలో మొత్తం 100 మున్సిపాలిటీలు, కార్పోరేషన్లు, నగర పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. వీటిలో మైదుకూరు మినహా మిగిలిన 99 స్థానాల్లో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఎస్ఈసీ తేదీని ఖరారు చేసింది. గతంలో అక్టోబర్ 28న ఈ ఎన్నికల పోలింగ్ నిర్వహించాలని భావించిన ఎస్ఈసీ.. ఇప్పుడు తాజా పరిణామాల నేపథ్యంలో దాన్ని కాస్తా నవంబర్ 1కు మార్చింది. మైదుకూరు మున్సిపల్ ఎన్నికల్లో మళ్లీ నామినేషన్ల ప్రక్రియ నిర్వహించాలని, ఆ తర్వాతే విడిగా పోలింగ్ తేదీని ఖరారు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. తాజా షెడ్యూల్ ప్రకారం రాష్ట్రంలో 99 పట్టణ స్థానిక సంస్థల్లో ఈ నెల 25న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల తుది జాబితాలను ఖరారు చేస్తారు. అలాగే నవంబర్ 1న ఈ 99 స్థానాల్లో ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టి, ఫలితాలు విడుదల చేస్తారు. దీంతో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ దాదాపు పూర్తవుతుంది. మైదుకూరు స్థానంతో పాటు కోర్టులో ఉన్న 23 స్థానాల్లో కేసుల పరిష్కారం తర్వాత ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. మరోవైపు వైఎస్సార్సీపీ దాఖలు చేసిన పిటిషన్ లో నామినేషన్ల పొడిగింపుపై ఇవాళ సాయంత్రం లోగా నిర్ణయం తీసుకోవాలని చెప్పినా.. ఎస్ఈసీ మాత్రం పొడిగింపుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అంటే పొడిగింపు లేనట్లేనని భావిస్తున్నారు. అలాగే మున్సిపల్ ఎన్నికల పోలింగ్ తేదీ మార్పు నేపథ్యంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ తేదీల్లోనూ మార్పు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు నామినేషన్ల గడువు పొడిగించని ఎస్ఈసీ నిర్ణయంపై వైఎస్సార్సీపీ తిరిగి సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది.

ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చడంపై అధ్యయనం: సీఎం రేవంత్ రెడ్డి





బలగం టీవీ, హైదరాబాద్:

ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ-ఏ గ్రూపులో చేర్చే అంశంపై మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. నిరుపేదల కోసం జీవితాలను త్యాగం చేసిన పోరాటయోధులు పండుగ సాయన్న, దొడ్డి కొమురయ్యల విగ్రహాలను ట్యాంక్ బండ్ పరిసరాల్లో ప్రతిష్టించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. పండుగ సాయన్న చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. సాయన్నపై రూపొందించిన పాటలను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ముదిరాజ్ కమ్యూనిటీని బీసీ-డీ నుంచి మరో గ్రూపులోకి మార్చే అంశంపై గతంలో సరైన లెక్కలు లేవన్న కారణంగా న్యాయస్థానాలు ఆ ప్రతిపాదనను తిరస్కరించాయని గుర్తుచేశారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన ప్రాతిపదికగా భవిష్యత్తులో న్యాయపరమైన చిక్కులు ఎదురుకాకుండా ముదిరాజ్‌లను గ్రూపు-ఏ లోకి మార్చడంపై మంత్రివర్గ ఉపసంఘం సమగ్రంగా అధ్యయనం చేస్తుందని తెలిపారు. ఈ ఉపసంఘం న్యాయనిపుణులు, అధికారులతో సంప్రదింపులు జరిపిన మీదట, మంత్రివర్గంలో చర్చించి ముదిరాజ్‌లకు న్యాయం జరిగేలా సరైన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.ప్రభుత్వం నిర్వహించిన కులగణనతో ఇప్పుడు బీసీల లెక్కలు (SEEEPC) పక్కాగా ఉన్నాయని, పక్కా ప్రణాళికతో సముచిత నిర్ణయం తీసుకుంటామన్నారు. ముదిరాజ్‌లను బీసీ-ఏ గ్రూపులో చేర్చడం ద్వారా గంగపుత్రులకు అన్యాయం జరుగుతుందన్న అనుమానాలు, అపోహలు ఉన్నాయని, అన్ని వివరాలపై ఆ వర్గాలతో చర్చించి వారిలోని అపోహలను దూరం చేయాలని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కి సూచించారు.స్వతంత్ర భారతదేశంలో ఎవరూ చేయని పని, జనగణనలో కులగణన చేసి చూపించాం. 2024 ఫిబ్రవరి 4న కమిషన్ ఏర్పాటు చేసి సరిగ్గా ఏడాదికి 2025 ఫిబ్రవరి 4 నాటికి కులగణన లెక్కలు చేసి దేశానికి ఆదర్శంగా నిలబడ్డాం.ఆ కులగణన లెక్కలే బలహీనవర్గాలకు ధైర్యాన్ని చ్చాయి. అడిగే హక్కును కల్పించింది. ప్రతి ఇంటి తలుపుతట్టి సమాచారాన్ని నిక్షిప్తం చేశారు. లెక్కల్లో తేడాలు ఉన్నాయని భావిస్తే, ఏదైనా కారణంతో ఎవరి వివరాలైనా నమోదు కాకపోతే, వారి వివరాలను నమోదు చేయించండి.ఒకటి అరా ఎక్కడైనా తప్పిపోతే లెక్కలను సవరించుకోవడం మన బాధ్యత. ప్రభుత్వం ఓపెన్ మైండ్ తో ఉంది. పక్కాగా లెక్కగట్టి సామాజిక న్యాయం చేయాలన్నదే ప్రభుత్వ ఆశయం. విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో పక్కా న్యాయం జరగాలన్నదే లక్ష్యం. అని ముఖ్యమంత్రి వివరించారు.ఎస్సీ ఉపకులాల వర్గీకరణ కోసం చాలామంది బిడ్డలు ప్రాణాలు కోల్పోయారని, 40 ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్యను ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిష్కరించిందని గుర్తుచేశారు. దేశంలోనే ఎస్సీ కులాల వర్గీకరణ చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలబడ్డామని చెప్పారు.ఇలా జటిలమైన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతున్నామని అన్నారు. ఆలస్యమైనా అన్యాయం జరగకుండా చూసే బాధ్యత నాది. ఈ జాతి సమస్యలపై సంపూర్ణ అవగాహన నాకుంది. నిరుపేదలు, బహుజనులకు అండగా వారి భూములను రక్షించాలని, జమీందార్లు, జాగీర్దార్లు, భూస్వాములకు వ్యతిరేకంగా పౌరుషంతో నేలకొరిగినా ఫరవాలేదని సర్వం ఒడ్డి పండుగ సాయన్న పోరాటం చేశారని కొనియాడారు. నిరుపేదలు పండుగ సాయన్న పేరును జానపదాల రూపంలో పల్లెల్లో ఇప్పటికీ స్మరిస్తారని చెప్పారు.ఆ గొప్ప పోరాటయోధుడు పాలమూరు బిడ్డ అయినందుకు నాకెంతో గర్వకారణంగా ఉందన్నారు. జాతి మొత్తం తలెత్తుకునే విధంగా చరిత్ర పుటల్లో పండుగ సాయన్నకు ఒక పేజీ ఉండాలి. సమాజానికి ఉపయోగపడేది ఏదైనా తక్షణ నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు గురించి ముఖ్యమంత్రి గారు ప్రస్తావిస్తూ.. గత పాలకులు అమలు చేసిన సంక్షేమ పథకాలు వేటినీ రద్దు చేయకపోగా వాటిని మరింత మెరుగ్గా రెండింతలు చేసి అమలు చేస్తున్నామని వివరించారు.గతంలో 2 రూపాయలకే కిలో బియ్యం పథకం ఉంటే ఇప్పుడు రాష్ట్రంలో 3.48 కోట్ల మందికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తున్నాం. వ్యవసాయానికి ఉచిత కరెంటిస్తే, ఇప్పుడు 200 యూనిట్ల లోపు వినియోగదారులు 55 లక్షల కుటుంబాలకు ఉచితంగా గృహవిద్యుత్ ఇస్తున్నాం.రూ. 2 లక్షలున్న రాజీవ్ ఆరోగ్యశ్రీని పరిమితిని రూ. 10 లక్షలకు పెంచాం. రైతు భరోసా రూ. 10 వేలు ఉంటే రూ. 12 వేలకు పెంచి ఇస్తున్నాం. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. అందుకోసం ప్రభుత్వం ఇప్పటికే రూ. 14 వేల కోట్లకు పైగా వెచ్చించింది.25 లక్షలకు పైగా రైతులకు రూ. 2 లక్షల మేరకు రుణమాఫీ చేశాం. నిరుపేదలకు 8 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం. షాదీముబారక్, కళ్యాణ లక్ష్మి ఏ పథకం ఆపలేదు. మంచి పని ఎవరు చేసినా వాటిని మరింత మెరుగ్గా చేసి అమలు చేశామే తప్ప ఏ ఒక్కటీ ఆపలేదు అని స్పష్టం చేశారు.సర్వాయి పాపన్న గౌడ్, దొడ్డి కొమురయ్య, కొండా లక్ష్మణ్ బాపూజీ, జ్యోతీరావు పూలే, చాకలి ఐలమ్మ ఎంతో మంది బహుజనుల కోసం పోరాడిన యోధులని గుర్తుచేశారు. కొందరు పోరాటయోధుల చరిత్రను కనుమరుగు చేశారు. జాతి కోసం జీవితాంతం తపించి, సర్వం త్యాగం చేసిన వారికి చరిత్రలో స్థానం లేకపోతే, ఈ నేల ఉన్నా లేకపోయినా ఒకటే అని వ్యాఖ్యానించారు. సర్వాయి పాపన్న గౌడ్, జ్యోతీరావు పూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేసినట్టుగానే ట్యాంక్ బండ్ చుట్టూ ఉన్న ప్రాంతంలో దొడ్డి కొమురయ్య, పండుగ సాయన్న విగ్రహాలను ఏర్పాటు చేస్తాం అని ముఖ్యమంత్రి ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, ఈటల రాజేందర్, సలహాదారు వీ హనుమంతరావు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ నిర్వహించిన శిక్షణ



- కార్యక్రమానికి హాజరైన పొత్తుర్ సర్పంచ్ అశ్విని

బలగం టీవీ, ఇల్లంతకుంట



డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ వారు హైదరాబాద్ లో గ్రామ పంచాయతీ అభివృద్ధి, గ్రామ సభ నిర్వహణ వంటి అంశాల పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఇల్లంతకుంట మండలం లోని పొత్తూరు గ్రామ సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్ హాజరై పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నకు రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి ముగ్గురు సర్పంచ్ లు ఎంపిక కాగా ఇటీవలే ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్న మల్లారం సర్పంచ్ సంగం అర్పిత రెడ్డి, మార్తన్న పేట సర్పంచ్ గ్యాదపాక దీపిక, పొత్తూర్ సర్పంచ్ పట్నం అశ్విని లు కార్యక్రమం లో పాల్గొన్నారు.

కొమురం భీమ్ ఆశయాల సాధనకు కృషి చేయాలి



- జల్, జంగల్, జమీన్ నినాదంతో పోరాడిన మహనీయుడు కొమురం భీమ్

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో కొమురం భీమ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాఫ్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తోట ఆగయ్య మాట్లాడుతూ జల్, జంగల్, జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన కొమురం భీమ్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటం, చూపిన ధైర్యసాహసాలు, చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు . కొమురం భీమ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బూర బాలు, మొగిలి నాగరాజు, ఎల్లారెడ్డిపేట మండల సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, ఫ్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ కుంబాల మల్లారెడ్డి, తంగళ్లపల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గజాబింకర్ రాజన్న, మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్, అమర్‌రావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు



- పూల మాల వేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల

పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వేడుకలు నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి.. ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన అందించిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, జిల్లా సహకార శాఖ అధికారి రామకృష్ణ, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్ శాఖలో పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం..

- కలెక్టర్ గరిమ అగ్రవాల్



బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల:

ఆయుష్ శాఖలో నేషనల్ ఆయుష్ మిషన్ (NAM) ద్వారా అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన వివిధ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.అభ్యర్థులు తమ దరఖాస్తులను శుక్రవారం 23 వ తేదీ ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఈ నెల 29వ తేదీ వరకు అందజేయాలని సూచించారు.పీజీ మెడికల్ ఆఫీసర్ -1, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ -2, డైటీషియన్ -1, సైకలాజికల్ కౌన్సిలర్ -1, యోగా ప్రొఫెషనల్ -1 పోస్టులు ఉన్నట్లు తెలిపారు. పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్: Rajannasiricilla.telangana.gov.in లో సంప్రదించాలని సూచించారు.

గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- కనీస వేతనం రూ.30 వేలు చెల్లించాలి..
- మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి



బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల

గ్రామ పంచాయతీ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయడంతోపాటు, రెండో వేతన సవరణ సంఘం (పీఆర్సీ) పరిధిలోకి తీసుకువచ్చి కనీస వేతనాన్ని రూ.30 వేలుగా నిర్ణయించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి, గ్రామ పంచాయతీ ఉద్యోగుల, కార్మికుల సంఘం జిల్లా గైడ్ అన్నల్ దాస్ గణేష్ డిమాండ్ చేశారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా పంచాయతీ అధికారికి యూనియన్ నాయకులు వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 56 వేల మంది గ్రామ పంచాయతీ కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. గ్రామాల పరిశుభ్రత కోసం నిత్యం మురికి కూపాల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస రక్షణ పరికరాలు, ఉచిత వైద్య సేవలు అందకపోవడం విచారకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు వేతనాలు పెంచడంతోపాటు, వారిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.కార్మికులకు నష్టం కలిగిస్తున్న మల్టీపర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేసి, గతంలో ఉన్న కేటగిరీలను కొనసాగించాలని కోరారు. కార్మికులందరికీ ఆరోగ్య కార్డులు అందించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అక్టోబర్ 26న నిర్వహించనున్న 'చలో హైదరాబాద్' కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని, ఈ కార్యక్రమానికి అనుమతి ఇవ్వాలని జిల్లా పంచాయతీ అధికారిని కోరినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

సర్ వ్యతిరేక నిరసనలో పాల్గొననున్న ఆర్థికవేత్త పరకాల ప్రభాకర్

- అక్టోబర్ 23న దేశవ్యాప్తంగా సర్‌కు వ్యతిరేకంగా నిరసనలు



బలగం టీవీ, న్యూఢిల్లీ:

అక్టోబర్ 23వ తేదీన సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిర్వహించనున్న నిరసన కార్యక్రమాల్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక కార్యకర్తలు, ప్రజాసంఘాల ప్రతినిధులు, ఇతర యాక్టివిస్టులు పాల్గొననున్నారు. ఈ నిరసన కార్యక్రమాల్లో ప్రముఖ ఆర్థికవేత్త పరకాల ప్రభాకర్ పాల్గొననుండటం రాజకీయ, సామాజిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భర్త అయిన పరకాల ప్రభాకర్ ఈ నిరసనలో పాల్గొనడం ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. సర్ ప్రక్రియకు వ్యతిరేకంగా తమ అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ, ఈ అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించి చడమే లక్ష్యంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొంటున్నారు. అక్టోబర్ 23న జరగనున్న ఈ నిరసన కార్యక్రమాల్లో వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులు, కార్యకర్తలు పాల్గొననుండటంతో ఈ కార్యక్రమాలపై ఆసక్తి నెలకొంది.

గడ్డం పెంచితే సీఎం అవుతారా? కేటీఆర్‌పై ధర్మపురి అర్వింద్ సెటైర్లు



బలగం, హైదరాబాద్

తెలంగాణలో బీజేపీ పార్టీ సైలెంట్ అయిపోయిందన్న ప్రచారంపై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్ర స్థాయిలో స్పందించారు. రాష్ట్రంలో పార్టీ సైలెంట్ కాలేదని, 2028 ఎన్నికల్లో తెలంగాణలో కాషాయ సునామీ సృష్టించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రభంజనం సృష్టించేందుకు తెరవెనుక పనులన్నీ వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. నిజామాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు.తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పరస్పరం కాపాడుకుంటున్నాయని అర్వింద్ ఆరోపించారు. రాష్ట్రంలో ఈ రెండు పార్టీల మధ్య పొత్తుకు చర్చలు జరుగుతున్నాయని, దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కరే అడ్డుగా ఉన్నారని పేర్కొన్నారు. అయితే సీఎం రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ హైకమాండ్ తీవ్ర అసంతృప్తితో ఉందని, ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లుగా బీఆర్ఎస్-కాంగ్రెస్ పొత్తు ద్వారా రేవంత్ రెడ్డిని రాజకీయంగా పక్కన పెట్టాలని చూస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో లక్షల కోట్లు దోచుకున్నారని, అలాంటి బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు మళ్లీ ఓటేసే పరిస్థితి లేదని అర్వింద్ స్పష్టం చేశారు. అధికారం కోల్పోయిన తర్వాత సోషల్ మీడియాలో పెయిడ్ ప్రమోషన్లు చేయించుకుంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. త్వరలో తెలంగాణలోని మీడియా ఛానల్స్, సోషల్ మీడియా హ్యాండిల్స్ అన్నీ కాషాయమయం కాబోతున్నాయని, ఆ సమయంలో బీఆర్ఎస్ నేతలు సమాధానం చెప్పక తప్పదని హెచ్చరించారు.ఇదే సమయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గడ్డం పెంచడంపై అర్వింద్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. గడ్డం పెంచుకుంటే ముఖ్యమంత్రి అవుతావని ఎవరో చెబితేనే కేటీఆర్ అలా చేస్తున్నారని ఎగతాళి చేశారు. గతంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా సీఎం కావాలని గడ్డం పెంచుకున్నారని, కానీ ఆయన గడ్డం పెరిగింది తప్ప పార్టీ పుంజుకోలేదని గుర్తుచేశారు. కేటీఆర్‌కు కూడా గడ్డం పెరుగుతుంది తప్ప భవిష్యత్తులో ఆయన ముఖ్యమంత్రి అయ్యే ప్రసక్తే లేదన్నారు.రాబోయే ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోకుండా బీజేపీ సొంత బలంతో అధికారంలోకి రావడం తథ్యమని అర్వింద్ స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని ఎవరూ మాయం చేయనవసరం లేదని, ఆ పార్టీ అంతర్గత కలహాలతో కాలక్రమేణా తానే కనుమరుగవుతుందని జోస్యం చెప్పారు.

ఇన్‌ఛార్జి హెచ్ఎం సస్పెన్షన్..

- మధ్యాహ్న భోజనంలో నిర్లక్ష్యం ఎఫెక్ట్..



బలంగా-హైదరాబాద్

పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై నిర్లక్ష్యం వహించిన ఇన్‌ఛార్జి హెచ్ఎంపై వేటు పడింది. డిచ్‌పల్లి మండలం కమలాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్ఎం అమర్ సింగ్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు.2026 సెప్టెంబర్ 15 నుంచి 22వ తేదీ వరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడంలో నిర్లక్ష్యం జరిగినట్లు పలు వార్తా పత్రికల్లో కథనాలు ప్రచురితమయ్యాయి. దీంతో కలెక్టర్..ఈ ఉదంతంపై విచారణ జరిపించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం అమలులో అలసత్వం చోటుచేసుకున్నట్లు విచారణలో వెల్లడైంది. దీంతో ఇన్‌ఛార్జి హెచ్ఎం అమర్ సింగ్‌ను సస్పెన్షన్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థులకు అందాల్సిన సంక్షేమ పథకాలు, ప్రయోజనాల అమలులో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం ఉపేక్షించబోమని ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు.

నియామక ఉత్తర్వుల కాపీ అందజేత



బలగం, హైదరాబాద్

నిజామాబాద్ జిల్లా కూ చెందిన 2025 సంవత్సరంలో విధి నిర్వహణలో అమరుడైన పోలీస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ , పోలీస్ కానిస్టేబుల్ 1923 గారి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగం కల్పిస్తూ జారీ చేసిన నియామక ఉత్తర్వుల కాపీని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.యస్ నేడు గురువారం కుటుంబ సభ్యులకు అందజేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమరవీరుల కుటుంబాలను ఆదుకునే చర్యల్లో భాగంగా , అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రమోద్ కుమార్ కుటుంబ సభ్యులకు (ప్రణీత) కు ప్రభుత్వ ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందజేయడం జరిగింది. అందులో భాగంగా నేడు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నియామక ఉత్తర్వుల కాపీని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా అమరుడైన ప్రమోద్ కుమార్ చేసిన సేవలను స్మరించుకుంటూ , పోలీస్ శాఖ విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువదని పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని , వారి సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. దేశం , ప్రజల భద్రత కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.

లక్ష్యం మేరకు బ్యాంకులు రుణాలు ఇవ్వాలి

- -బ్యాంకర్లు.. జిల్లా అధికారులు సమన్వయంతో ప్రజలకు పథకాలు అందించాలి
- కలెక్టర్ గరిమ అగ్రవాల్



బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల:

జిల్లాలోని అన్ని బ్యాంకులు ప్రభుత్వ లక్ష్యం మేరకు రుణాలు మంజూరు చేయాలని డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ, డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ చైర్ పర్సన్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ, డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ సమావేశాన్ని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఆడిటోరియంలో గురువారం నిర్వహించారు. ముందుగా వ్యవసాయం, గృహ, విద్య రుణాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాలు, మహిళా సంఘాలకు రుణాల పంపిణీ, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, పీఎం విశ్వకర్మ అమలు, పురోగతి, లక్ష్య సాధన పై బ్యాంకుల వారీగా సమీక్ష చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలోని బ్యాంకులు తమకు కేటాయించిన అన్ని విభాగాల రుణాల లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. వ్యవసాయ, విద్య, స్వయం ఉపాధి, గృహ తదితర రుణాల పంపిణీ లక్ష్యం 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. ఇండ్ల నిర్మాణాలకు రుణం ఇవ్వాలని ఆదేశించారు. ఆర్ సేథీ ఆధ్వర్యంలో ఏ ఏ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారో ఆరా తీశారు. వివిధ శాఖలు, పరిశ్రమలకు ఉపయోగపడే శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఇప్పటి వరకు 13 విభాగాల్లో 314 మందికి శిక్షణ ఇచ్చిన సంస్థ ప్రతినిధులను అభినందించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి స్వయం ఉపాధి పొందేలా రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. మహిళా సంఘాలకు ఇస్తున్న రుణాలపై సమీక్ష చేశారు. మహిళలు తీసుకుంటున్న రుణాలతో స్వయం ఉపాధికి ఉపయోగించుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో మహిళా సంఘాలకు ప్రభుత్వ రుణాలపై అవగాహన కల్పించాలని, అర్హులైన వారికి రుణాలు ఇప్పించాలని ఆదేశించారు. ఎల్ నినో నేపథ్యంలో బ్యాంకులు అర్హులైనవారికి రుణాలు మంజూరు చేయాలని సూచించారు. జిల్లాలోని ఆయా బ్యాంకర్లు.. జిల్లా అధికారులు సమన్వయంతో ప్రజలకు పథకాలు అందించాలని ఆదేశించారు. ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పై వినియోగదారులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. సమావేశంలో ఎల్ డీ ఎం రాజీవ్ కుమార్, ఆర్ బీ ఐ ఎల్ డీ ఓ చేతన్ ఎం గోరేఖర్, నాబార్డ్ డీ డీ ఎం దిలీప్ చంద్ర, యూ బీ ఐ బ్యాంక్ అధికారి కృష్ణమాచారి, ఆయా బ్యాంకుల ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జన గణన సమాచారం పక్కాగా సేకరించాలి



- జిల్లా ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

జన గణన సమాచారం క్షేత్రస్థాయిలో నాణ్యతతో పక్కాగా సేకరించాలని జిల్లా ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. భారత జనగణన–2027లో భాగం గా రెండో దశ జనాభా గణన నిర్వహణపై ఛార్జ్ ఆఫీసర్ల(తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, అదనపు ఛార్జ్ ఆఫీసర్లు ఎంపీడీఓల)కు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురు వారం శిక్షణ కార్యక్ర మాన్ని నిర్వహించారు. జనా భా గణన రెండో దశను సమర్థవంతంగా నిర్వ హించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, క్షేత్ర స్థాయిలో గణన ప్రక్రియ అమలు, గణన సిబ్బంది విధులు, బాధ్యతలు, జనాభాకు సంబంధించిన వివరాల కచ్చితమైన సేకరణ, సమాచార నమోదు, సంబంధిత మార్గదర్శకాల అమలు తదితర అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఎన్యూమరేటర్ల నియామక ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వార్డు ఆఫీసర్ల నుంచి వివరాలు సేకరించి .. హౌస్ లిస్టింగ్ బ్లాక్ ల ఆధునీకరణ పూర్తి చేయాలని సూచించారు. 800 కంటే జనాభా ఎక్కువ ఉంటే నూతన ఎన్యూమరేషన్ బ్లాక్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. జనాభా గణన అత్యంత ప్రాధాన్యత కలిగిన జాతీయ కార్యక్రమమని, ఈ ప్రక్రియలో పొరపాట్లకు తావులేకుండా ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికి సంబంధించిన 40 ప్రశ్నలతో కూడిన వివరాలను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ఛార్జ్ అధికారులు, అదనపు ఛార్జ్ అధికారులు తమ పరిధిలోని గణన సిబ్బందికి అవసరమైన సూచనలు అందిస్తూ, శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు.అన్ని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, జనగణన–2027 రెండో దశ జనాభా గణనను విజయవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.కార్యక్రమంలో జిల్లా జనగణన అధికారి & ముఖ్య ప్రణాళిక అధికారి సంపత్ కుమార్, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి వీర భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

వెట్టిచాకిరి, కార్మిక హక్కులపై విస్తృత అవగాహన కల్పించాలి : కలెక్టర్ గరిమ అగ్రవాల్



బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల

వెట్టిచాకిరీ నిర్మూలన, కార్మిక హక్కులపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, బాధితులకు అందుబాటులో ఉన్న సహాయ వ్యవస్థల గురించి తెలియజేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన స్వేచ్ఛారథం ప్రచార వాహనాన్ని గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వెట్టి చాకిరి నిషేధానికి పకడ్బందీ చట్టాలు అమల్లో ఉన్నాయని, వెట్టి చాకిరికి గురైన బాధితులను గుర్తించడం, రక్షించడం, వారికి పునరావాసం కల్పించడం, అవసరమైన సహాయాన్ని అందించడం వంటి అంశాల్లో జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు.కార్మికుల హక్కులను పరిరక్షించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, కార్మికులు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు, వెట్టిచాకిరీకి సంబంధించిన ఘటనలు ఎదురైనప్పుడు సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. బాధితులకు సహాయం అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నెంబర్ 080-69434343 గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.కార్యక్రమంలో సహాయ కార్మిక అధికారి ఆర్ కృష్ణ సాగర్, సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, ఏడీ మైన్స్ క్రాంతి, పాల్గొన్నారు.

జిల్లాలో ఖో-ఖో క్రీడాభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తాం



- నిజామాబాద్ జిల్లా ఖో-ఖో అసోసియేషన్ అధ్యక్షుడు జీవి భూమా రెడ్డి,
- ప్రధాన కార్యదర్శి శ్రీమతి మీసాల సుజాత
- నిజామాబాద్ జిల్లా ఖో-ఖో అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

బలగం, హైదరాబాద్

జిల్లాలో ఖో-ఖో క్రీడాభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని అసోసియేషన్ నూతన అధ్యక్షుడు జీవి భూమా రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీమతి మీసాల సుజాత తెలిపారు. గురువారం నిజామాబాద్‌లోని టీఎన్జీవోస్ భవన్‌లో నిజామాబాద్ జిల్లా ఖో-ఖో నూతన అసోసియేషన్ ఎన్నికలు వివిధ మండల ఖో-ఖో అసోసియేషన్ల ప్రతినిధుల సమక్షంలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా ఖో-ఖో అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి, న్యాయవాది ఎస్. చరణ్ కుమార్ అధికారికంగా ప్రకటించారు. నూతన కార్యవర్గం వివరాలు- అధ్యక్షుడిగా జీవి భూమా రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీమతి మీసాల సుజాత, కోశాధికారిగా ఎస్. గంగారెడ్డి-, ఉపాధ్యక్షులుగా ఎస్. నాగేశ్వరరావు, గోపి శోభ, శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులుగా జి. వెంకటేశ్వరరావు, సీహెచ్. నరసింహులు, రాజా గౌడ్, సీహెచ్. రాము, కార్యవర్గ సభ్యులు (ఈసీ మెంబర్లు): శ్రీనివాస్, సురేష్, కీర్తి, సంతోషి, ఎం.సి. శ్రీను, సుధాకర్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ప్రక్రియను రిటర్నింగ్ అధికారి ఎస్. చరణ్ కుమార్ పర్యవేక్షించారు. తెలంగాణ ఖో-ఖో అసోసియేషన్ తరఫున శ్రీకాంత్, నిజామాబాద్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ తరఫున బొబ్బిలి నర్సయ్య, జిల్లా యువజన క్రీడల శాఖ తరఫున పవన్ కుమార్ పరిశీలకులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లాలో ఖో-ఖో క్రీడను మరింత విస్తరించి, యువతలో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ పెంపొందించేందుకు నూతన కార్యవర్గం సమష్టిగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం, జిల్లాస్థాయి పోటీలను సమర్థవంతంగా నిర్వహించడం, క్రీడాకారులకు మెరుగైన అవకాశాలు కల్పించడం, జిల్లా నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో క్రీడాకారులు రాణించేలా కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు.

నాలుగు నెలలుగా జీతాలు లేక నాచారం

ఈఎస్ఐ అస్పత్రి లో కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె

- కార్మికుల జీతాలు చెల్లించడంలో అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్య వైఖరి
- ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహ విమర్శ





బలగం, హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో పనిచేయుచున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ఒకటవ తేదీనే జీతాలు చెల్లిస్తాము అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్భాటాలు చెబుతున్నప్పటికీ ఈఎస్ఐ ఆసుపత్రిలో అది అమలు కాకపోవడం తీవ్ర అన్యాయమని ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ విమర్శించారు. నాలుగు నెలలుగా జీతాలు అందకపోవటంతో నేడు నాచారం ఈఎస్ఐ ఆసుపత్రిలో పనిచేయుచున్న అన్ని రంగాల కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పనులు నిలిపివేసి సమ్మె నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎం నరసింహ మాట్లాడుతూ గత నెల రోజుల క్రితం ఆస్పత్రి సూపరింటెండెంట్ లో యూనియన్ ఆధ్వర్యంలో కలిసి జీతాలకే లెటర్ ఇవ్వటం జరిగిందని ఈనెల 13వ తేదీన ఒక గంట నిరసన ధర్నాలు సైతం నిర్వహించడం జరిగిందని 19వ తేదీ వరకు జీతాలు వేస్తామని కాంట్రాక్టర్లు చెప్పి మాట తప్పడం కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని కారు విమర్శించారు. కార్మికులకు తక్షణం జీతాలు చెల్లించకని వేళలా కార్మిక శాఖ మంత్రి కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాచారం ఈఎస్ఐ ఆసుపత్రి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు భాస్కరాచారి, నర్సింగ్ రావు, వేణుమాధవ్, నిరంకారీ, నీలిమ,నర్సింహా, రాజేష్, రాజకుమార్ చారి, అశోక్, సమద్ తదితరులు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రస్తుత కాళేశ్వరం ప్రాజెక్టు దుస్థితికి

కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలే బాధ్యత

- తెలంగాణలో క్రాప్ హాలిడే ప్రకటిస్తే ముందుగా రైతులకు ఏకరకు రూ 50 వేలు అందించాలి :
- ఎంపీ అర్వింద్



బలగం, హైదరాబాద్, అక్టోబర్ 22:

రాష్ట్రం లో రైతులు ఎదుర్కొంటున్న అనిశ్చితికి కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు (కేఎల్ఐఎస్) ప్రస్తుత దుస్థితికి కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలే సమానంగా బాధ్యత వహించాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఆరోపించారు. గురువారం నిజామాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపి ధర్మపురి అర్వింద్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు కోసం దాదాపు రూ.లక్ష కోట్లను ఖర్చు చేయగా, వారి అవినీతి కారణంగా ప్రాజెక్టు కట్టిన కొద్ది కాలములోనే దెబ్బతిన్నదని కుంగి పోయిందని ఆరోపించారు. అంతేగాక రైతులకు ఎదో చేస్తామని గద్దె నెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడ ఈ ప్రాజెక్టును పునరుద్ధరించేందుకు గత మూడున్నరేళ్లుగా తగిన వహించిందని తీవ్ర స్థాయిలో విమర్శించారు.సాగునీరు, జలవనరుల నిర్వహణపై ప్రభుత్వం దీర్ఘకాలిక దృష్టితో వ్యవహరించి ఉంటే, ఎల్‌నినో ప్రభావం సహా ప్రస్తుత వ్యవసాయ సవాళ్లను ఎదుర్కొనేం దుకు రాష్ట్రం మరింత మెరుగ్గా సిద్ధమయ్యే దని అర్వింద్ అన్నారు. తెలంగాణలో క్రాప్ హాలిడే ప్రకటిస్తే ముందుగా రౌతులకు ఏకరకు రూ 50 వేలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే రాష్ట్రంలో పరిస్థితులను కూడా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నాయని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పరస్పరం కాపాడుకుంటు న్నాయని పార్టీల మధ్య పొత్తుకు చర్చలు జరుగుతున్నాయని, దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కరే అడ్డుగా ఉన్నారని పేర్కొన్నారు. అయితే సీఎం రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ హైకమాండ్ తీవ్ర అసంతృప్తితో ఉందని, ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లుగా బీఆర్ఎస్-కాంగ్రెస్ పొత్తు ద్వారా రేవంత్ రెడ్డిని రాజకీయంగా పక్కన పెట్టాలని చూస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. అలాగే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని అర్వింద్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. యాసంగి సీజన్‌లో వరి సాగును నిరుత్సాహపరిచే ప్రతిపాదనపై స్పందిస్తూ.. రైతులు తమ భూములను బీడుగా వదిలేయాలని కోరే ముందు ప్రభుత్వం ఎకరాకు రూ.50 వేల పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే రైతులకు క్వింటాల్ వరికి రూ.50 వేల ధర లభించేలా చూస్తామని అర్వింద్ పేర్కొన్నారు. ఈ హామీని స్టాంప్ పేపర్‌పై రాసి ఇచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నానని ఎంపీ స్పష్టం చేశారు. నిజామాబాద్‌లోని మాధవనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ) నిర్మాణం పూర్తికావడంలో జరుగుతున్న జాప్యంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు త్వరలో భారీ ఎత్తున బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ఎంపీ ప్రకటించారు. ఈ అంశానికి సంబంధించిన పూర్తి వాస్తవాలను ప్రజల ముందుంచుతానని వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి గోపిడి ప్రవంతి రెడ్డి, నాగోల్ల లక్ష్మీనారాయణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గద్దె భూమన్న, భరత్ రెడ్డి, పొతన్ కార్ లక్ష్మీనారాయణ, నిమ్మల శ్రీనివాస్, ప్రమోద్ కుమార్, జ్యోతి, బంటు రాము, నక్క రాజేశ్వర్, బద్దం కిషన్ పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో

పారదర్శకత పాటించాలి

- లాటరీ పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలి: ప్రభుత్వానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వినతి
- అక్రమ కేటాయింపులు జరిగితే సహించేది లేదు: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

బలగం, హైదరాబాద్, అక్టోబర్ 22:డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో అవకతవకలను అరికట్టి, పారదర్శకంగా లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరుతూ హైదరాబాద్ మహానగర పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గురువారం తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి వీపీ గౌతమ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎల్బీనగర్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, ఉప్పల్, మహేశ్వరం, అంబర్‌పేట నియోజకవర్గాల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో అక్రమాలు చోటుచేసుకున్నాయని ఎమ్మెల్యేలు ఆరోపించారు. ఈ అంశాలను ఆధారాలతో సహా ప్రత్యేక కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నిజమైన పేదలకు ఇళ్లు కేటాయించాల్సి ఉండగా, మంత్రులు, అధికారుల సిఫారసుల ఆధారంగా లాటరీ పద్ధతి పాటించకుండా ఇష్టానుసారంగా కేటాయింపులు జరుగుతున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు విమర్శించారు. అలాగే నియోజకవర్గాల్లో ఇందిరమ్మ కమిటీల ఎంపిక ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ నాయకుల నిర్ణయాలకు వదిలేయడం వల్ల అర్హులైన పేదలకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు.ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ, నిజమైన పేదలకు దక్కాల్సిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అక్రమ మార్గాల్లో ఇతరులకు కేటాయిస్తే సహించేది లేదని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారితో కలిసి సచివాలయాన్ని ముట్టడిస్తామని పేర్కొన్నారు.